

TS-11-0036701

నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 70 ఆదివారం, నవంబర్ 08, 2026 , పేజీలు - 12 వెల : 2/-



పాఠకులకు ప్రకటనకర్తలు
శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయం సెలవు కావున సోమవారం పత్రిక వెలబడదు.
తిరిగి పునర్ దర్శనం మంగళవారం

పాలమూరు అభివృద్ధికి అడ్డుపడింది కేసీఆర్ పాలనే!



- జైలు భయంతోనే కాళేశ్వరంపై సీబీఐ విచారణలో జాప్యం
- అందుకే మోడీ ముందు కేసీఆర్ మోకరిల్లారు
- హైదరాబాద్ నుంచి లగచర్లకు బారులు తీరేలా తీర్చిదిద్దుతా
- విద్య, వైద్యం, ఉపాధి కోసం కొడంగల్ బాట పట్టాలి: కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి
- హకీంపేటలో మంత్రులతో కలిసి రైతు మేళా ప్రారంభం

రంగారెడ్డి,నవంబర్ 7 : ప్రాణహితచేవెళ్ల సాగునీటి ప్రాజెక్టుకు నాటి కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా కల్పిస్తామని చెప్పినా, కేసీఆర్ తన నియంతృత్వ ధోరణితో ప్రాజెక్టు పేరు, ఊరు మార్చి కాళేశ్వరం నిర్మించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ ప్రాజెక్టు నుంచి చుక్కనీరు కూడా అందించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగకుండా కేసీఆర్ ఢిల్లీలో ప్రధాని మోడీ ముందు మోకరిల్లి జాప్యం చేయిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ పేరెత్తితే మామ, అల్లుడికి వణుకు పుడుతోందని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

కొడంగల్ ఎత్తిపోతల టెండర్లలో భారీ దోపిడీ!

- మంత్రి పొంగులేటి కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చేలా టెండర్ల ప్రక్రియ
- రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిన ప్రాజెక్టు వ్యయం
- చుక్కనీరు అందకముందే ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 7 : కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ వ్యవహారంపై ఆయన శనివారం సామాజిక మాధ్యమం వేదికగా స్పందించారు. కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం టెండర్లు పిలవగా, మంత్రి పొంగులేటికి చెందిన సొంత కంపెనీ కూడా వాటిలో పాల్గొన్నదని ఆరోపించారు. నామమాత్రపు కంపెనీలతో టెండర్ల ప్రక్రియటెండర్లలో పాల్గొన్న మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్న నామమాత్రపు సంస్థలుగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. చివరకు ఒక్క కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం మిగతా2లో...

బీజేపీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టం

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలు బలహీనపడ్డాయి
'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంపై సోనియాగాంధీ ఇంటర్వ్యూ



న్యూఢిల్లీ,నవంబర్ 7 : బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలన వల్ల దేశ సామాజిక స్వరూపం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలకు తీవ్ర నష్టం జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ అన్నారు. తన జీవిత కథ ఆధారంగా రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం సందర్భంగా 'ది హిందూ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలను వెల్లడించారు.గత 12 ఏళ్లలో మిగతా2లో...

నేడు, రేపు కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వర్షాలు

పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచన



రష్యాతో ట్రంప్ రహస్య చర్చలు

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా ప్రయత్నాలు



వాషింగ్టన్,నవంబర్ 7 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేక ప్రతినిధి కిరిల్ దిమిత్రేవ్‌తో రహస్యంగా సమావేశమయ్యారు. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి త్వరలోనే శాంతి ఒప్పందం కుదిరే అవకాశం మిగతా2లో...

4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు

నేడు కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ ప్రారంభం



హైదరాబాద్,నవంబర్ 7 : దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి ఆదివారం కొడంగల్‌లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు సీఎం స్వయంగా మిగతా2లో...

దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి శుభాకాంక్షలు

సైనికులతో కలిసి పండుగ జరుపుకుంటా...



తెలుగు రాష్ట్రాల ప్రజలకు సీఎంల దీపావళి శుభాకాంక్షలు

- ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి: చంద్రబాబు, రేవంత్‌రెడ్డి



దీపావళి పండుగపై ధరల భారం!

నెయ్యి, వెన్న నుంచి డ్రైఫ్రూట్స్ వరకు భారీగా పెరిగిన ధరలు
70 శాతం వరకు పెరిగిన పిస్తా ధరలు.. 15 శాతం పెరిగిన మిఠాయిల తయారీ వ్యయం



సిద్దిపేట అభివృద్ధి పనులపై హరీశ్‌రావు నిలదీత

- వెటర్నరీ కళాశాల తరలింపుపై ఆగ్రహం..
నిలిచిపోయిన ప్రాజెక్టులపై ప్రభుత్వానికి ప్రశ్నలు



సిద్దిపేట,నవంబర్ 7 : సిద్దిపేట జిల్లాలో గత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. శేఖర్‌రావుపేటలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు సంధించారు. కొడంగల్‌లో అభివృద్ధి పనులపై ప్రస్తావనగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొడంగల్‌లో రెండు 50 పడకల ఆస్పత్రులు, ఫైర్‌స్టేషన్, తండాలకు మిగతా2లో...

పాలమూరు అభివృద్ధికి అడ్డుపడింది కేసీఆర్ పాలనే!

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేటలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మేళాలో సీఎం రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, శ్రీహరితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆశించి 2009లో కేసీఆర్‌ను ఈ ప్రాంతం నుంచి పార్లమెంట్‌కు పంపించారని గుర్తుచేశారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మక్తల్‌కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తవుతాయని ప్రజలు ఆశించారని తెలిపారు. కానీ కేసీఆర్ పదేండ్ల పాలనలో పాలమూరు జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి రైల్వే లైన్, సిమెంట్ ఫ్యాక్టరీలు, సాగు, తాగునీటి సౌకర్యాలను కూడా కల్పించలేదన్నారు. తమ ప్రభుత్వంలో మక్తల్‌నారాయణపేట ఎత్తిపోతల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.గతంలో రైతులకు ఎకరానికి రూ.2 లక్షల పరిహారం కూడా ఇవ్వలేదని, మంత్రి శ్రీహరి రైతులకు ఎకరానికి రూ.20 లక్షల పరిహారం ఇప్పించారని పేర్కొన్నారు. కొడంగల్‌ను విద్య, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, హైదరాబాద్ విమానాశ్రయం నుంచి లగచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు అభివృద్ధి విస్తరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాండూరు కంది పప్పును ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ప్రాంతాన్ని అభివృద్ధి చేసి స్థానిక రైతుల పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లే ప్రస్తుతం కరువు పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించలేకపోతున్నామని సీఎం అన్నారు. మేడిగడ్డ కూలిపోవడానికి గత ప్రభుత్వ పెద్దల కమీషన్ల కక్కుర్తే కారణమని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం లక్షలాది ఎకరాలకు నీరందుతోందని తెలిపారు. ఎల్‌నినో, గోదావరి, కాళేశ్వరం జలాలపై చర్చించేందుకు రెండు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్‌ను కోరినట్లు చెప్పారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల వ్యవహారాలపై వాస్తవాలు వెల్లడిస్తామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినో కరువును అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వచ్చి ప్రజలను కలుస్తానని సీఎం తెలిపారు.

కొడంగల్ ఎత్తిపోతల టెండర్లలో భారీ దోపిడీ!

(మొదటి పేజీ తరువాయి)

సాధించేలా ఈ వ్యవహారం సాగిందని విమర్శించారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకతకు తావులేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు దక్కేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.**ఐదేళ్లలో కాదు.. ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం** ఈ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం భారీగా పెరగడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని తెలిపారు. అంటే దాదాపు ఐదు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రాజెక్టు ద్వారా ఒక్క చుక్క నీరు కూడా అందలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. **తాగునీటి కోసం ప్రజల అవస్థలు** తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచి, కాంట్రాక్టుల ద్వారా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. **రాహుల్‌గాంధీ స్పందించాలి** కొడంగల్ ఎత్తిపోతల పథకం టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న ఈ వ్యవహారాన్ని వివరిం చేందుకు క్రోనీ క్యాపిటలిజం, బహిరంగ దోపిడీ, క్లెప్టోక్రసీ వంటి పదాలు కూడా సరిపోవడం లేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇలాంటి దోపిడీకి సరిపో యే కొత్త పదాన్ని రాహుల్ గాంధీ సూచించాలని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ, టెండర్లలోనూ అనుకూలమైన సంస్థలకే లబ్ధి చేకూర్చే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు సీఎంల దీపావళి శుభాకాంక్షలు

అమరావతి, హైదరాబాద్,నవంబర్ 7 :

తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. **ప్రతి దీపం సమాజానికీ వెలుగునివ్వాలి: చంద్రబాబు** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని చంద్రబాబు పేర్కొ న్నారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరి యాలని, ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు చిగురించాలని ఆకాంక్షించారు. మనం వెలిగించే ప్రతి దీపం ఇంటికే కాకుండా సమాజానికీ వెలుగునివ్వాలని, ఇతరుల జీవితాల్లో సంతోషం నింపడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐకమత్యం, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.**ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు: రేవంత్‌రెడ్డి** దీపావళి వెలుగులు ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజాప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలతో పండుగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.**పవన్ కల్యాణ్, కేసీఆర్ శుభాకాంక్షలు** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆయురారో గ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

దీపావళి పండుగపై ధరల భారం!

న్యూఢిల్లీ,నవంబర్ 7 : ఈ ఏడాది దీపావళి పండుగ సంబరాలు సామాన్యుల జేబులకు చిల్లులు పెట్టనున్నాయి. పండుగ మిఠాయిల తయారీకి అవసరమైన నెయ్యి, వెన్న, పాల ఉత్పత్తులతో పాటు డ్రైఫ్రూట్స్ ధరలు భారీగా పెరిగాయి. గత దీపావళితో పోలిస్తే కొన్ని రకాల పిస్తా ధరలు ఏకంగా 70 శాతం వరకు పెరిగాయి. మిఠాయిలు, బహుమతి ప్యాకెట్ల తయారీ వ్యయాలు కనీసం 15 శాతం పెరగడంతో పండుగ ఖర్చులు మరింత భారంగా మారాయి.**పాల ఉత్పత్తుల ధరల పెంపు** పండుగ సమయంలో డిమాండ్ పెరగడం, సరఫరా పరిమితుల కారణంగా అమూల్, నందిని, ఆవిన్ వంటి డెయిరీ సంస్థలు పలు ఉత్పత్తుల ధరలను పెంచాయి. అమూల్ కిలో నెయ్యి ధర రూ.630 నుంచి రూ.680కి చేరింది. 500 గ్రాముల నెయ్యి ప్యాక్ ధర రూ.325 నుంచి రూ.345కి పెరిగింది. 100 గ్రాముల వెన్న ప్యాక్ రూ.63 నుంచి రూ.66కు, 500 గ్రాముల ప్యాక్ రూ.310 నుంచి రూ.325కు చేరింది. ఆన్‌లైన్ మార్కెట్‌లో లీటరు నెయ్యి ధర రూ.700 నుంచి రూ.740 వరకు పలుకుతోంది.**ఆకాశాన్నంటుతున్న డ్రైఫ్రూట్స్ ధరలు** డ్రైఫ్రూట్స్ ధరలు కూడా సామాన్యులకు భారంగా మారాయి. గత దీపావళితో పోలిస్తే పిస్తా ధరలు 60 నుంచి 70 శాతం, బాదం ధరలు 20 నుంచి 40 శాతం పెరిగాయి. మిఠాయిల తయారీలో ఉపయోగించే పెషావరి పిస్తా కిలో ధర రూ.4,000కు చేరింది. పొట్టు తీయని పిస్తా హోల్‌సేల్ ధర ఏడాదిలో 74 శాతం పెరిగి కిలో రూ.1,650కు చేరింది. జీడిపప్పు ధరలు 5 నుంచి 8 శాతం, కిస్‌మిస్ 2 నుంచి 5 శాతం, ఖర్జూరం 5 నుంచి 10 శాతం, అంజీర్ 5 నుంచి 15 శాతం పెరిగాయి. అమెరికాఇరాన్ ఘర్షణల కారణంగా ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి దిగుమతులకు ఎదురవుతున్న సరఫరా సమస్యలు ధరల పెరుగుదలకు కారణమని దిగుమతిదారులు చెబుతున్నారు. **కార్పొరేట్ బహుమతుల బడ్జెట్‌కు కోత** ముడిసరుకులు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో మిఠాయిలు, ప్రీమియం గిఫ్ట్ హ్యాంపర్ల ధరలు కనీసం 15 శాతం పెరిగాయి. దీంతో పలు కంపెనీలు ఉద్యోగులు, ఖాతాదారులు, వ్యాపార భాగస్వాములకు ఇచ్చే దీపావళి కానుకల జాబితాను తగ్గిస్తున్నాయి. పెద్ద బహుమతి ప్యాకెట్లకు బదులుగా చిన్న ప్యాకెట్లను ఎంపిక చేసుకుంటున్నాయి.**పెరుగుతున్న ద్రవ్యోల్బణం** సెప్టెంబర్‌లో ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతానికి చేరగా, మొత్తం రిటైల్ ద్రవ్యోల్బణం 5.54 శాతానికి పెరిగింది. చక్కెర, మిఠాయిల ధరల ద్రవ్యోల్బణం ఆగస్టులో 10.9 శాతం ఉండగా, సెప్టెంబర్‌లో 13.8 శాతానికి చేరింది.

చక్కెర ధరల పెరుగుదల కూడా 24.3 శాతం నుంచి 29.8 శాతానికి ఎగబాకింది. ఈ పరిణామాలతో పండుగ కొనుగోళ్లు సామాన్య కుటుంబాల బడ్జెట్‌పై మరింత భారంగా మారనున్నాయి.

నదుల అనుసంధానంతోనే నల్లగొండ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం!

గోదావరి, కృష్ణా జలాలను అనుసంధానించాలి

డిండి ప్రాజెక్టుపై ప్రభుత్వ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదు: కల్వకుంట్ల కవిత

నల్లగొండ,నవంబర్ 7 జిల్లాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న సాగునీటి, తాగునీటి సమస్యలతో పాటు ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే గోదావరి, కృష్ణా నదుల అనుసంధానమే మార్గమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం డిండి



రిజర్వాయర్ వద్ద నిర్వహించిన ప్రజెంటేషన్‌లో ఆమె మాట్లాడారు. ఏదుల నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలిస్తామన్న ప్రభుత్వ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదని కవిత విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల ఇప్పటికే ఉన్న పాలమూరురంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలకూ ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకే అవసరమైన నీటిని తీసుకురాలేని పరిస్థితుల్లో డిండికి ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. గోదావరి జలాలను వినియో గించుకునేలా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న బస్వాపూర్ రిజర్వాయర్, అనుబంధ పనులను పూర్తి చేయాలని ఆమె సూచించారు. గత ప్రభుత్వ హయా ంలో సాగునీటి రంగంలో జరిగిన తప్పులకు తాను కూడా బాధ్యత వహిస్తానని అంగీకరించిన కవిత, ప్రస్తుత ప్రభుత్వం కూడా కీలక ప్రాజెక్టులను ముం దుకు తీసుకెళ్లడంలో విఫలమైందని విమర్శించా రు. కరువు పరిస్థితులతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బీజేపీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం మారిన తర్వాత కూడా వాటిని తిరిగి గాడిలో పెట్టేందుకు చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు లభించడం లేదని, ఎన్నికల సంఘం, ప్రధాన మీడియాపై అధికార పార్టీ ప్రభావం ఉందని విమర్శించారు.తన రాజకీయ ప్రయాణం, రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీల నుంచి నేర్చుకున్న విలువలు, 1975-77 అత్యవసర పరిస్థితి, 2004లో ప్రధానమంత్రి పదవిని తిరస్కరించడం వంటి అంశాలను ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. ప్రజల్లో అసహనం పెరుగుతోందని, ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణపై తాను ఆశాభావంతో ఉన్నానని సోనియాగాంధీ పేర్కొన్నారు.

నేడు, రేపు కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వర్షాలు

కోస్తాంధ్ర, నవంబర్ 7 :

రాయలసీమ ప్రాంతాల్లో నేడు, రేపు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కృష్ణా, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్ష సూచన ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

రష్యాతో ట్రంప్ రహస్య చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ట్రంప్ వెల్లడించారు. అయితే చర్చల వివరాలను మాత్రం బయటపెట్టలేదు.రష్యాతో సంబంధాలను మెరుగుపరుచుకోవడం ద్వారా చైనారష్యా బంధాన్ని బలహీనపరచడంతో పాటు ఇంధన రంగంలో ఆర్థిక ప్రయోజనాలు పొందాలని అమెరికా భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రష్యా నుంచి డీజిల్ దిగుమతులపై కూడా చర్చలు జరిగినట్లు కథనం పేర్కొంది.మరోవైపు, ఈ ఒప్పందం ఉక్రెయిన్ భద్రత, ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ట్రంప్‌పుతిన్ ప్రతినిధుల చర్చలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ల మంజూరు పత్రాలను అందజేయనున్నారు.**మూడు వర్గాలకు పింఛన్లు** కొత్తగా మంజూరు చేసిన పింఛన్లలో వితంతువులు, ఒంటరి మహిళలకు 3 లక్షలు, దివ్యాంగులకు లక్ష, కల్లుగీత, చేనేత కార్మికులకు 50 వేల పింఛన్లు కేటాయించారు. మొత్తం 4.50 లక్షల మంది అర్హులకు లబ్ధి చేకూరనుంది. **అన్ని జిల్లాల్లో పంపిణీ** కొడంగల్‌లో కార్యక్రమం ప్రారంభమైన అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నారు. కొత్తగా పింఛన్లు మంజూరైన వారందరికీ నవంబర్ నెల నుంచే పింఛను మొత్తాన్ని అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,నవంబర్ 7 (పి.సి.డబ్ల్యూ న్యూస్):

దీపావళి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలు సుఖసంతోషాలు, ప్రశాంతత, విజయాలతో వెలిగిపోవాలని ఆకాంక్షించారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో వీడియోను విడుదల చేశారు. గత కొన్నేళ్లుగా సైనికులతో కలిసి దీపావళి జరుపుకుంటున్న మోదీ.. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని వెల్లడించారు.

సిద్దిపేట అభివృద్ధి పనులపై హరీశ్‌రావు నిలదీత

(మొదటి పేజీ తరువాయి)

రహదారులు, 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించామని హరీశ్‌రావు తెలిపారు. చెరువుల అభివృద్ధితో పాటు ప్రతి మండలంలో గోదాములు నిర్మించామని పేర్కొన్నారు. అలాంటప్పుడు సిద్దిపేటలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు.**నిలిచిపోయిన ప్రాజెక్టులపై ప్రశ్నలు** రంగనాయకసాగర్ కాలువల పనులు గతంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను మూడేళ్లయినా పూర్తి చేయలేదని హరీశ్‌రావు ఆరోపించారు. వెయ్యి పడకల ఆస్పత్రి, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయని విమర్శించారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించడం వెనుక కారణమేంటని ప్రభుత్వాన్ని నిలదీశారు.**రైతులకు ఇచ్చిన హామీలేవీ?** మూడు పంటలకు రైతుబంధు ఇవ్వలేదని హరీశ్‌రావు ఆరోపించారు. గతంలో వ్యవసాయ బావుల వద్ద 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేదని, ప్రస్తుతం 7 నుంచి 8 గంటలకే ఎందుకు పరిమితమవుతోందని ప్రశ్నించారు. విద్యుత్ అంతరాయాలతో రైతుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు.మూడేళ్లుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేశానని ముఖ్యమంత్రి చెబుతున్నారని, ఆ కష్టం ప్రజల కోసమా? కమీషన్ల కోసమా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేటలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం!

ఏడాదిన్నరలో 10,456 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి

ప్రతి భూమికి పట్టాతో పాటు మ్యాప్.. ప్రత్యేక భూధార్ నంబర్: మంత్రి పొంగులేటి




హైదరాబాద్,నవంబర్ 7 : రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో భూ దోపిడీ జరిగిందని ఆరోపించారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామలో ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన, నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భూముల సమగ్ర రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఏడాదిన్నరలో 10,456 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రతి భూమికి పట్టాతోపాటు మ్యాప్ అందజేస్తామని, ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు.దీంతో భూముల వివరాల్లో పారదర్శకత పెరిగి, భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడటంతో పాటు రాష్ట్రంపై రూ.8.25 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని విమర్శించారు. గత ప్రభుత్వ అప్పులకు ప్రతినెలా రూ.6,500 కోట్లు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు.

కమలాపురంలో పోలీసుల విస్తృత తనిఖీలు.. 56 బైక్‌లు, 7 ఆటోలు సీజ్



ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మణుగూరు మండలం కమలాపురం గ్రామంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో విస్తృత తనిఖీలు నిర్వహించడంతో పాటు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా ప్రజలకు పోలీసు వ్యవస్థను మరింత చేరువ చేస్తున్నామని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గత మూడేళ్లుగా పట్టణాలు, బస్తీల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామాల్లోకి అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించినట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 56 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. అలాగే 7 బెల్ట్ షాపులపై దాడులు చేసి రూ.18,300 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో విద్యార్థి ఆత్మహత్య.. కాలేజీ ప్రిన్సిపాల్ వేధింపులే కారణమంటూ విద్యార్థుల ఆందోళన!



హైదరాబాద్:హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్ పరిధిలో ఉన్న అమృత హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలో విషాద ఘటన చోటుచేసుకుంది. శనివారం ఉదయం ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తోటి విద్యార్థులు కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. కాలేజీ ప్రిన్సిపాల్ వేధింపుల కారణంగానే విద్యార్థి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ, ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

అయితే విద్యార్థులు చేసిన ఆరోపణలు ఇంకా నిర్ధారణ కాలేదు. విద్యార్థి మృతికి గల అసలు కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

విద్యార్థుల డిమాండ్లు:
విద్యార్థి మృతిపై నిష్పక్షపాతంగా పోలీసుల విచారణ జరపాలి.
ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా పరిశీలించాలి.
ప్రైవేట్ కాలేజీలు, హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి.
వేధింపుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.
విద్యార్థుల భద్రత, కాలేజీల బాధ్యతపై ఈ ఘటన మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది.

రంగనాథ్ ప్రత్యక్షంగా కోర్టులో హాజరు కావాల్సిందే

కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు మరోసారి ఆగ్రహం



కోర్టు ఉత్తర్వులు ఉన్నా కూడా భూమిలో కూల్చివేతలు చేపట్టి, ప్రభుత్వ భూమిని కాపాడామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని హైకోర్టులో బాధితుడి పిటిషన్
సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 173 (పార్ట్), 175 (పార్ట్) తదితర సర్వే నంబర్లలోని 36.37 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు చెందిందని, కూల్చివేతలు చేపట్టకూడదని 2024లో ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తూ కూల్చివేతలు చేపట్టడమే కాకుండా, ప్రభుత్వ భూమిని కాపాడినట్టు హైడ్రా తప్పుడు ప్రచారం చేసుకుంటుందని దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్ ఈ పిటిషన్‌ను విచారిస్తూ, మీపై కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని, ప్రత్యక్షంగా కోర్టులో హాజరు కావాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి టీకే. శ్రీదేవి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులకు నోటీసులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు

నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

పెండింగ్ కేసుల పరిష్కారంపై ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS సమీక్ష
E-Petty కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జాప్యం చేయొద్దు.. ఎస్‌హెచ్‌ఓలకు ఎస్పీ ఆదేశాలు





నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సైబర్ వారియర్స్‌తో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలకు సంబంధించిన పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలకు సంబంధించిన కేసులను త్వరగా దర్యాప్తు చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా E-Petty కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏ కేసును కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచవద్దని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించిన డీడీలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఈ విషయంలో ఎలాంటి జాప్యం చేయవద్దని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని కేసుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, సీఐలు కృష్ణ, మల్లేష్, ఎస్సైలు లింబాద్రి, అశోక్, ముత్యం, మహిళా ఎస్సై శ్రావణితో పాటు డీసీఆర్‌బీ, ఐటీ కోర్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

పోలీసుల ఆరోగ్యమే సమర్థవంతమైన విధులకు పునాది
వీక్లీ పరేడ్‌తో సిబ్బందిలో క్రమ-శిక్షణ, శారీరక దృఢత్వం
ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలి: జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్





నిర్మల్ జిల్లా DAR హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం నిర్వహించిన వీక్లీ పరేడ్‌లో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొని పోలీస్ సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్డ్ డ్రిల్, స్వార్డ్ డ్రిల్‌ను పరిశీలించారు. పోలీస్ విధులు సమర్థవంతంగా నిర్వహించాలంటే క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం కూడా ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు.

పోలీసులు నిత్యం ప్రజల భద్రత కోసం బాధ్యతతో పనిచేస్తుంటారని, అందుకు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని ఎస్పీ సూచించారు. విధులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యక్తిగత లేదా విధులకు సంబంధించిన సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధులతో పాటు కుటుంబానికి కూడా సమయం కేటాయిస్తూ మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు మల్లేష్, గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావు, శేఖర్, శ్రీపాల్, రామకృష్ణ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ పరేడ్‌లో AR సిబ్బందితో పాటు నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్, నిర్మల్ రూరల్ సర్కిల్, సోన్ సర్కిల్, DCRB, IT కోర్, SB సిబ్బంది, PCR, షీ టీమ్, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు..

కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి
బాణాసంచాతో ప్రమాదం.. ద్వీపాల వెలుగులో పండుగ జరుపుకోవాలి -- జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



దీపావళి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. పండుగ వేళ ఇతరులకు ఇబ్బంది కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

బాణాసంచా ప్రమాదం.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి:
బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు, ఇది ప్రమాదం, ద్వీపాల వెలుగుతో పండుగ జరుపుకోవాలి. ముఖ్యంగా పెద్ద శబ్దాలు వచ్చే బాంబులు, ప్రమాదకరమైన బాణాసంచా వినియోగానికి దూరంగా ఉండాలని తెలిపారు. బాణాసంచా కాల్చేటప్పుడు తగినంత దూరం పాటించాలని, నీటి బకెట్ లేదా ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. చిన్నపిల్లలను ఒంటరిగా బాణాసంచా కాల్చడానికి అనుమతించకుండా పెద్దల పర్యవేక్షణలోనే కాల్చించాలని కోరారు. వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారిని బాణాసంచా కాల్చే ప్రదేశాలకు దూరంగా ఉంచాలని తెలిపారు. నివాస ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, వాహనాల సమీపంలో బాణాసంచా కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాల్చిన బాణాసంచా అవశేషాలను నిర్లక్ష్యంగా వదిలేయకుండా ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.

అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలు నిర్వహించరాదు:.
బాణాసంచా విక్రయించే వ్యాపారులు సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని, అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయరాదని ఎస్పీ స్పష్టం చేశారు. దుకాణాల్లో అగ్నిప్రమాద నివారణ చర్యలు పాటించాలని, నిబంధనలకు అనుగుణంగా మాత్రమే విక్రయాలు నిర్వహించాలని సూచించారు.

పండుగను ఆనందంగా జరుపుకోవడమే కాకుండా మన కుటుంబ సభ్యుల భద్రతతో పాటు చుట్టుపక్కల వారి క్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని ఎస్పీ కోరారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం. ప్రజలందరి సహకారంతో దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆకాంక్షించారు.

రిమ్స్ ఆసుపత్రిలో రూ 32 లక్షల విలువ చేసే వెంటిలేటర్ల చోరీ కేసు ఛేదన

టెక్నీషియన్ల ముసుగులో వచ్చి వెంటిలేటర్ల చోరీ
అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ -- నాలుగు వెంటిలేటర్లు స్వాధీనం
ముగ్గురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్ట్,
రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలు రికవరీ
చోరీ చేసిన వైద్య పరికరాలను కొనుగోలు చేసిన హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్
మహారాష్ట్ర, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ గతంలో చోరీలకు పాల్పడిన నిందితులు
సీసీటీవీ కెమెరాల వల్ల కేసు చేదన.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్





నిందితుల వివరాలు:
1. సజ్జన్ బసంత్ మోతే (43), s/o బాసన్, నివాసం మహంకాళి వార్డు, చంద్రపూర్, మహారాష్ట్ర.(అరెస్ట్)
2. అభిజిత్ -- మహారాష్ట్ర, చంద్రపూర్.(పరారీ)
3. మేడం కొండా రెడ్డి (35), తండ్రి చిన్నమాల కొండారెడ్డి, నివాసం ప్రగతి నగర్, హైదరాబాద్.(అరెస్ట్)

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు అత్యవసర చికిత్స అందించే వెంటిలేటర్లను చోరీ చేసిన అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, చోరీకి గురైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.

వివరాల్లోకి వెళితే..
గత నెల 30వ తేదీన మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన సజ్జన్ బాసన్ మోతే, అభిజిత్ అనే ఇద్దరు వ్యక్తులు టెక్నీషియన్లుగా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోకి ప్రవేశించారు. రోగులకు చికిత్స అందిస్తున్న సమయంలో వారి ప్రాణ హాని కలిగించే విధానంగా ఆసుపత్రిలోని రెండో అంతస్తులో ఉన్న =×జఖ, ూూూ=× వార్డులలో రోగులకు అత్యవసర చికిత్స అందించే నాలుగు పనిచేసే మైండ్ రే బ్రాండ్ కు చెందిన వెంటిలేటర్లను చోరీ చేసి మహారాష్ట్రకు తరలించారు.

అనంతరం చోరీ చేసిన వైద్య పరికరాలను విక్రయించేందుకు హైదరాబాద్‌కు చెందిన మెడికల్ ఎక్విప్మెంట్ సేల్స్ అండ్ సర్వీస్ వ్యాపారి కొండా రెడ్డిని సంప్రదించారు. దొంగిలించిన వస్తువులని తెలిసి కూడా కొనుగోలు చేసేందుకు అంగీకరించిన కొండల్ రెడ్డి, వాటిని కొనుగోలు చేయడానికి చంద్రపూర్‌కు వచ్చాడు. వైద్య పరికరాలను కారులో పెట్టుకుని హైదరాబాద్‌కు వెళ్తుండగా, ఆదిలాబాద్ ఆర్టీవో కార్యాలయం సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీసులను గమనించిన నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో నిందితులు.. గతంలో మహారాష్ట్రలోని చంద్రపూర్ వద్ద గల నాగ్‌భీడ్, వని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ వైద్య పరికరాలను చోరీ చేసినట్లు వెల్లడించారు. వీరు దొంగిలించిన వైద్య పరికరాలను హైదరాబాద్‌కు చెందిన కొండా రెడ్డికి విక్రయించినట్లు విచారణలో తేలింది. పోలీసులు నిందితుల వద్ద నుండి రిమ్స్ ఆసుపత్రిలో చోరీ చేసిన నాలుగు వెంటిలేటర్లు, నిజామాబాద్ ఆసుపత్రిలో చోరీ చేసిన ఒక వెంటిలేటర్, ఒక చీూ మిషన్, మహారాష్ట్ర వని ఆసుపత్రిలో చోరీ చేసిన ఫీటల్ మానిటర్, చంద్రపూర్ నాగభీడ్ ఆసుపత్రిలో చోరీ చేసిన డయాథెరపీ మిషన్‌తో పాటు నగదు, రూ 1 లక్ష నగదు, సెల్ ఫోన్లు, ఒక బైకు, కారు స్వాధీనం చేసుకున్నారు. రోగుల ప్రాణాలకు అవసరమైన వైద్య పరికరాలను చోరీ చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వైద్య పరికరాల కొనుగోలు, విక్రయాల విషయంలో అనుమానాస్పద లావాదేవీలు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలి. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

సిసి టివి కెమెరాలు ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. సీసీటీవీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో దొంగలు దొంగతనాలు చేయడానికి వెనుకడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై అఖిల్, ఆర్ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది హెచ్ సి రమణ, క్రాంతి, త్రిశూల్, అఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత -- చెరువు సింగారంలో రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు





తేదీ: 07-11-2026 స్థలం: చెరువు సింగారం గ్రామం, ముసలమడుగు గ్రామ పంచాయతీ, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.బూర్గంపాడు మండలం ముసలమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు సింగారం గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా తగ్గించవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీ=ా, ఎంపీడీవో, మండల అధ్యక్షులు పి. సుధాకర్ రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి పండుగ నందర్భంగా శుభాకాంక్షలు



నిజామాబాద్ నిజామాబాద్ ప్రజలందరికి నవంబర్ 8న దీపావళి పండుగ సందర్భంగా గౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య., ఐ.పి.యస్., గారు " శుభాకాంక్షలు " తెలియజేసారు.ఈ సంవత్సర కాలంలో ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో మరియు సుఖ సంతోషములతో కాలము గడుపవలయుము.అహంకారం , స్వార్థంతో కూడిన చీకట్లను పారద్రోలి మంచి " దీపం " వెలిగించి పది మందికి వెలుతురును ఇవ్వాలి.పిల్లలు బాణ సంచాలు కాల్చేటప్పుడు కుటుంబ పెద్దలు దగ్గర ఉండి తగు జాగ్రత్తలు తీసుకొవగలరు.శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా అందరు సహకరించాలి.ఎల్లప్పుడు ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా మరియు సోదర భావంతో మెలుగగలరు.ఇట్లు పోలీస్ పి.ఆర్.ఓ పోలీస్ కార్యాలయం నిజామాబాదు

పాకాల సరస్సులో విషాదం..



వరంగల్ / ఖానాపూంతల్లి, ఇద్దరు పిల్లలు మృతి ఖానాపురం మండల పరిధిలోని పాకాల సరస్సులో తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

స్టేట్ మీట్‌లో మెరిసిన మెదక్ అమ్మాయిలు

హ్యాండ్‌బాల్, ఖోఖోలో కాంస్య పతకాలు.. క్రీడాకారిణులకు ఎస్పీ సన్మానం



మెదక్: వరంగల్‌లో నిర్వహించిన 5వ స్టేట్ మీట్ క్రీడా పోటీల్లో మెదక్ జిల్లాకు చెందిన ఐదుగురు బాలికలు సత్తాచాటారు. రాజన్న సిరిసిల్ల జోన్ జట్టు తరఫున హ్యాండ్‌బాల్, ఖోఖో పోటీల్లో పాల్గొని కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ క్రీడాకారిణులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పతకాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణులను ఈ సందర్భంగా అభినందించారు.

మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం.

--ఎస్పీ శబరీష్

డ్రగ్స్ నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని మహబూబాబాద్ ఎస్పీ శబరీష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగే మారాచడమే తమ లక్ష్యమన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత తమ బంగారు భవిష్యత్తును మత్తు పదార్థాలకు బలి చేయవద్దని పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి తాగే వ్యక్తులు కానీ, గంజాయి అమ్మే వ్యక్తుల గురించి సమాచారం ఇస్తే రివార్డ్ అందజేస్తామన్నారు.

1/70 చట్ట పరిరక్షణకు ఆదివాసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి

ఈ నెల 30న దమ్మపేట తహశీల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి.
ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశంలో సోయం మోహన్ పిలుపు.



నేటి చర్చ :- దమ్మపేటమండలంలోని సుధాపల్లి గ్రామంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల మండల అధ్యక్షుడు సోయం మోహన్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.1/70 చట్టాన్ని కాపాడుకోవడంతో పాటు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ నెల 30న దమ్మపేట తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని ఆదివాసీలందరూ వేలాదిగా తరలిరావాలని కోరారు.1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు, చట్టాలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన గిరిజనేతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు.ఆదివాసీల ఐక్యతే హక్కుల పరిరక్షణకు ప్రధాన బలమని, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సోయం మోహన్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు బండారు సూర్యనారాయణ, కొర్సా వెంకటేష్ దొర, గడ్డం వెంకటేశ్వరరావు, వాసం వెంకటేశ్వరరావు, కుంజా చిన్నబాబు, కుర్సం చిన్నరాజు, తాటి రాము, తోలెం శ్రీను, కారం బోడయ్య, పద్దం విజయలక్ష్మి, మడకం ప్రసాద్, వెలకం అంజి, కేసరి వెంకటస్వామి, దారబోయిన పోతురాజు, ఉమ్మల సోమిరెడ్డి, కొర్సా వీదరాజు, సోయం నాగరాజు, మోకాల విత్తేజ్, కీసరి రవి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం మహబూబాబాద్‌లో భారీ 5ఖ రన్ -- 1,000 మందికి పైగా యువత, ప్రజల భాగస్వామ్యం

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలి
ఎమ్మెల్యే మురళీ నాయక్,
మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి
ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,
గంజాయి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలి.
- ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్







జిల్లా పోలీసు కార్యాలయం, మహబూబాబాద్ జిల్లా
మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 5ఖ రన్ విజయవంతంగా ముగిసింది. "=బఅ ూస్తుఅఅర్ ణతీబస్తం – – ూుఎ చీూ ంశీ ణతీబస్తం మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కలసి అడుగు వేద్దాం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, ప్రజలు కలిపి సుమారు 1,000 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు.
మహబూబాబాద్ పట్టణంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నుంచి ప్రారంభమైన 5ఖ రన్ బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా అయ్యప్ప దేవాలయం రోడ్డు, అక్కడి నుంచి తిరిగి బస్టాండ్ రోడ్డు మీదుగా పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ వరకు కొనసాగింది. ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు తమ సంఘీభావాన్ని చాటారు.
ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, ప్రజా ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.
ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ..
మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, ఉపాధి, లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు.
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ఒక్క పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యం తీసుకురావడం అభినందనీయమన్నారు.
ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ..
మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహాలు, అలవాట్లపై తగిన శ్రద్ధ చూపాలని అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వంటి అంశాలపై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలన ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ..
మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, ఆలోచనా విధానం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. యువత తమ జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టాలే తప్ప మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటం మాత్రమే కాకుండా, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
జిల్లాలో ఎవరైనా గంజాయి వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా, అక్రమంగా రవాణా చేస్తున్నా లేదా మాదకద్రవ్యాల కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
డ్రగ్స్ సమాచారం కోసం పోలీస్ కంట్రోల్ నంబర్: 8712656999
మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సహకారంతోనే ఈ పోరాటాన్ని విజయవంతం చేయగలమని ఎస్పీ పేర్కొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయని తెలిపారు.
జుంబా డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణ
5ఖ రన్ లో భాగంగా నిర్వహించిన జుంబా డ్యాన్స్ కార్యక్రమం పాల్గొన్న వారిలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను చాటారు. 5ఖ రన్‌లో ప్రతిభ కనబరిచిన విజేతలకు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ బహుమతులు అందజేసి అభినందించారు.

అక్రమంగా బాణాసంచా నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు

అనుమతులు, లైసెన్స్ లేకుండా మందుగుండు సామగ్రి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు.
వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
-- డిప్యూటీ కలెక్టర్ మురళి.





నేటి చర్చ :- దమ్మపేట దీపావళి పండుగను పురస్కరించుకొని మండల ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని దమ్మపేట మండల డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ), తహశీల్దార్ మద్దినేని మురళి సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు, వ్యాపారులకు ముందస్తుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ సమయంలో బాణాసంచా కొనుగోలు, విక్రయాలు, నిల్వల విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
మండల పరిధిలో బాణాసంచా వ్యాపారం నిర్వహించే వ్యాపారులు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందడంతో పాటు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు.
అనుమతులు, లైసెన్స్ లేకుండా బాణాసంచా నిల్వ చేయడం, విక్రయించడం, అలాగే ఇళ్లలో అక్రమంగా మందుగుండు సామగ్రిని నిల్వ ఉంచడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా బాణాసంచా నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
బాణాసంచా విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని, ముఖ్యంగా నిల్వ చేసే ప్రదేశాలు, విక్రయ కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలని కోరారు.
అదేవిధంగా మండల పరిధిలో ఎక్కడైనా అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వలు ఉంచడం, అక్రమ విక్రయాలు చేపట్టడం గుర్తించినట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
దీపావళి పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేందుకు ప్రజలు, వ్యాపారులు అధికారులకు సహకరించాలని డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి కోరారు.

నేరస్థులకు శిక్షలు పడేలా సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ - - ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి సీపీ అభినందనలు









లనిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతంగా పనిచేసిన కోర్టు కానిస్టేబుళ్లు, పీపీలు, పోలీసు సిబ్బందికి బహుమతులు, నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు.
వివిధ కేసుల్లో నిందితులకు న్యాయస్థానాల ద్వారా రెండు సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ కాలం శిక్షలు పడేలా సమర్థవంతంగా విధులు నిర్వహించిన కోర్టు కానిస్టేబుళ్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీలు), పోలీసు అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్, శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మొత్తం (46) మంది అడికారులకు నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.
రివార్డులు పొందినవారిలో డిప్యూటీ డైరెక్టర్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సి.రాము, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వెంకట రమణ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు పి.రాజేశ్వరి, ఎం.కిరణ్ కుమార్, కె.రాధా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.మురళీధర్ రావు, భరోసా సెంటర్ లైజనింగ్ ఆఫీసర్ సిహెచ్. నీరజ ఉన్నారు.అలాగే పర్యవేక్షణ అధికారులు ఎసిపి డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ లు కొమ్మూరి శ్రీనివాసరావు, పి.దామోదర్ రెడ్డి, ఎస్సై హరికృష్ణ, లైజనింగ్ అధికారులు ఎ.ఎస్సై లు శోభారాణి, కె.పరమేశ్వరి, అసిస్టెంట్ లిజనింగ్ ఆఫీసర్స్ లు హెడ్ కానిస్టేబుల్ ఎ.కుమారస్వామి, ఎండి.సలాలుద్దీన్ అక్తర్, పోలీస్ కానిస్టేబుల్ లు మల్లేష్, ప్రతాప్, రమేష్, అసిస్టెంట్ కోర్టు మానిటరింగ్ ఆఫీసర్(కానిస్టేబుల్) కె.నాగరాజు.
మిగతా అదికారులు ఏసీపీ కె.గిరికుమార్, డిఎస్పిలు జె.శివరామయ్య, పి.సదయ్య, సిఐలు డి.మల్లేష్, పి. మల్లేష్, కె.శ్రీధర్ రావు, ఎస్సైలు ఎమ్.భరత్ కుమార్, ఎమ్. సురేష్, టి. ప్రశాంత్ బాబు, గాలిబ్ షరీఫ్,
కోర్టు డ్యూటి అధికారులు డి.శ్రీనివాస్, ఎ. యాదగిరి, బి. రమేష్, ఎమ్.చందర్, ఎండి. సర్దార్ అలీ, ఎండి. తస్లిమ్, టి. రవికుమార్, సి హెచ్ రాజు, ఎల్. రాజు, ఎస్.రాజు, బి.స్వామి నాయక్, సి హెచ్ సాయి కిరణ్, ఎమ్. కార్తీక్ ,
ప్రాసెస్ డ్యూటి అదికారులు ఎమ్, రమేష్, డి. సదానంధం, జె.శేకర్, ఇ.బాబు, ఇ.సదయ్య,
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. కేసుల దర్యాప్తుతో పాటు న్యాయస్థానాల్లో పటిష్టమైన సాక్ష్యాధారాలను సమర్పించడం, సాక్షుల సమన్వయం, ప్రాసిక్యూషన్‌తో సమర్థవంతంగా సమన్వయం చేసుకోవడం ద్వారా నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు. నేరస్థులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు న్యాయం జరగడంతో పాటు నేరస్థుల్లో చట్టంపై భయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

పట్టణంలోని 10, 20, 21, 22వ వార్డుల్లో అభివృద్ధి పనులపై పరిశీలన

సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం
-- మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్.





నేటి చర్చ :- అశ్వారావుపేట పేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ 10, 20, 21, 22వ వార్డుల్లో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఎక్కడెక్కడ సీసీ రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉంది, ఎక్కడ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఏమిటనే అంశాలపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని జూపల్లి రమేష్ తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, వార్డు కౌన్సిలర్లు మిండా హరిబాబు, ఎస్.కె. నూర్జహాన్, నార్లపాటి దివాకర్, నార్లపాటి మౌనిక, మండల నాయకులు, ఆయా వార్డుల స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూ రీసర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి -- జిల్లా కలెక్టర్ అంకిత్

రాఘవపురంలో భూ సర్వే పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు చేపట్టిన సర్వే పనుల పురోగతిని, ప్రస్తుతం కొనసాగుతున్న సర్వే ప్రక్రియను సంబంధిత అధికారులు, సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహిస్తున్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.రాఘవపురం గ్రామ పరిధిలో మొత్తం 1,800 ఎకరాల ఒక కుంట విస్తీర్ణంలో భూ రీ సర్వే నిర్వహించాల్సి ఉందని సర్వే అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం పరిధి, ప్రభుత్వ భూములు, గ్రామంలోని రహదారులకు సంబంధించిన సర్వే ప్రక్రియను పూర్తి చేసి వాటి హద్దులను నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం మిగిలిన భూములకు సంబంధించి సర్వే పనులను ప్రారంభించి క్షేత్రస్థాయిలో కొనసాగిస్తున్నామని వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ భూ సర్వే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే సమయంలో గ్రామంలోని భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి భూమికి సంబంధించిన హద్దులను కచ్చితంగా గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ప్రైవేటు భూములు, రహదారుల హద్దుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించాలని సూచించారు.సర్వే పనుల్లో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మిగిలిన భూ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని భూములకు సంబంధించి స్పష్టమైన హద్దులు, కచ్చితమైన వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, సర్వేయర్ కిరణ్ కుమార్, సంబంధిత రెవెన్యూ, సర్వే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

నందిగామ అభివృద్ధికి నూతన శకం..

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి
ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాలు.. పలు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు, రహదారుల పనులకు శంకుస్థాపనలు
మంత్రి పర్యటనకు తిమ్మాపూర్ వద్ద ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు









రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నందిగామ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు.మంత్రి పర్యటన సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ సరిహద్దులోని తిమ్మాపూర్ వద్ద ఘన స్వాగతం లభించింది. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. నందిగామ గ్రామంలో ఇద్దరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని నూతన గృహాలను ప్రారంభించారు. మహిళా సమాఖ్య భవనం, అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే నందిగామ మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని, గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సైతం ప్రారంభించారు. అనంతరం నందిగామలో తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాత జాతీయ రహదారి-7 నుంచి నందిగామ మీదుగా నర్సప్పగూడ గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.
నందిగామలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారు లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నందిగామ మండలంలో ఒకే పర్యటనలో పలు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు, రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగడంతో స్థానికంగా అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి నెలకొంది..

ఆయుష్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల

జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో జాబితాలు అందుబాటులో..
అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 9 నుంచి 11 వరకు గడువు
-- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



నేటి చర్చ,పెద్దపల్లి, నవంబర్ 7:
జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమాల అమలులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్న ఆయుష్ పోస్టులకు సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఆయుష్ వైద్యాధికారుల మూడు పోస్టులు, ఫార్మసిస్ట్ ఒక పోస్టు, సైకో సోషల్ కౌన్సిలర్ ఒక పోస్టు, యోగా ప్రొఫెషనల్ ఒక పోస్టు కలిపి మొత్తం ఆరు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా, 149 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ వెల్లడించారు. వీటిలో ఆయుష్ వైద్యాధికారుల పోస్టులకు 115, ఫార్మసిస్ట్ పోస్టుకు 18, సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టుకు 6, యోగా ప్రొఫెషనల్ పోస్టుకు 10 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.
నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హత ప్రమాణాల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి, పోస్టుల వారీగా ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను రూపొందించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ peddapalli.telangana.gov.in ను సందర్శించి తమ మెరిట్ జాబితాలను పరిశీలించుకోవాలని సూచించారు.
జాబితాలపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలతో నవంబర్ 9, 10, 11 తేదీల్లో మూడు పని దినాల్లోగా సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత అందిన అభ్యంతరాలను స్వీకరించబోమని తెలిపారు.నియామక ప్రక్రియకు సంబంధించిన మరిన్ని వివరాలు, సందేహాల నివృత్తి కోసం జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్. అరుణను 9281172473 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

ఎన్‌హెచ్ఎం, ఎన్‌యూహెచ్ఎం పరిధిలో 95 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానంలో నియామకాలు
ఈ నెల 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ.. 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగులకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ శుభవార్త అందించింది. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం), జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ (ఎన్‌యూహెచ్ఎం) పరిధిలోని వివిధ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 95 పోస్టులను కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.
ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని, 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించేందుకు గడువు ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు రుసుముగా రూ.1,000 చెల్లించాల్సి ఉంటుందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించని విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో District Medical and Health Officer, Bhadradri Kothagudem పేరుతో తీసుకోవాలని సూచించారు.అర్హులైన అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్ [https://kothagudem.telangana.gov.in/](https://kothagudem.telangana.gov.in/?utm_sourceRchatgpt.com) నుంచి దరఖాస్తు నమూనాను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తిగా నింపిన దరఖాస్తుతో పాటు విద్యార్హతలు, ఇతర అవసరమైన ధ్రువపత్రాల ధ్రువీకరించిన ప్రతులు, డిమాండ్ డ్రాఫ్ట్‌ను జతచేసి ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఐడీఓసీ సముదాయం, పాల్వంచలో నేరుగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అందజేయాలని తెలిపారు. నియామకాలకు సంబంధించిన పోస్టుల వారీగా విద్యార్హతలు, అర్హత ప్రమాణాలు, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాలు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్‌లోని నిబంధనలను పూర్తిగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సూచించారు.

భార్యను హత్య చేసి గోదావరి నదిలో మృతదేహాన్ని పడవేసిన భర్త -- పోలీసుల గాలింపు చర్యల్లో మృతదేహం గుర్తింపు

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళ అదృశ్యం కేసులో పోలీసులు కీలక విషయాలను వెలికితీశారు.



తేదీ 06.11.2026న గుండారపు స్వరూప తన సోదరి భవాని కనిపించడం లేదని ఫిర్యాదు చేయడంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 205/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా భవాని భర్త బోడా నరేందర్ (30), ఏఆర్‌పీసీ-623, గోలియాతండా, టేకులపల్లి మండలం, పోలీసుల విచారణలో తన భార్యను హత్య చేసినట్లు వెల్లడించాడు.విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, తేదీ 03.11.2026 రాత్రి సుమారు 8 గంటల సమయంలో తన అద్దె ఇంటిలో భార్య భవానిని చేతులతో నులిమి, చున్నీతో గొంతు బిగించి హత్య చేసినట్లు నిందితుడు తెలిపాడు. అనంతరం మృతదేహాన్ని తెల్లని సంచిలో ఉంచి తన స్వగ్రామమైన గోలియాతండాకు తీసుకెళ్లి, తన తండ్రి హరిలాల్ సహాయంతో వ్యవసాయ పొలంలో దాచిపెట్టినట్లు వెల్లడించాడు.ఆ తర్వాత తేదీ 04.11.2026 రాత్రి సుమారు 11 గంటల సమయంలో తన తండ్రి సహాయంతో మృతదేహాన్ని మోటార్ సైకిల్‌పై భద్రాచలం గోదావరి బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి నదిలో పడవేసినట్లు విచారణలో తెలిపాడు. నేరానికి సంబంధించిన సాక్ష్యాలను మాయం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడినట్లు వెల్లడైంది.నిందితుడు తెలిపిన వివరాల ఆధారంగా పోలీసులు పంచుల సమక్షంలో గోదావరి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి భవాని మృతదేహాన్ని గుర్తించారు.ఈ కేసులో నిందితుడు బోడా నరేందర్‌ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెలికితీసేందుకు తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. నేరంలో ప్రమేయం ఉన్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, త్రీ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, వన్ టౌన్ సీఐ జితేందర్, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయ్ సింహారెడ్డి, త్రీ టౌన్ ఎస్ఐ రమేష్‌తో, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ

1,500 గ్రాముల గంజాయి స్వాధీనం -- నలుగురు నిందితుల అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు.

ఒడిశా సరిహద్దు నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయించేందుకు యత్నం.. గంజాయి రవాణా, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు: పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య



సూర్యాపేట, నవంబర్ 7: గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. ఇందులో భాగంగా సూర్యాపేట రెండవ పట్టణ పోలీసులు 1,500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై రామచంద్ర గౌడ్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం రోజున సాయంత్రం పట్టణంలోని చివ్వెంల రహదారిపై అమ్మ గార్డెన్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో పోలీసులను గుర్తించిన ఇద్దరు ప్రధాన నిందితులు పరారయ్యారు. గంజాయి తీసుకునేందుకు అక్కడికి వచ్చిన మరో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న 1,500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో ప్రధాన నిందితులైన బొంత అవినాష్, సోమపంగు నాని వర్ధన్ ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయిని తీసుకొచ్చేందుకు వెళ్లినట్లు, అరెస్టయిన నలుగురు వారికి డబ్బులు సమకూర్చినట్లు వెల్లడైంది. గంజాయిలో కొంత వినియోగించుకుని, మిగిలినది విక్రయించి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వారు ఈ వ్యవహారంలో పాల్గొన్నట్లు గుర్తించారు.
అరెస్టయిన నిందితులు:
1. రూపాని సందీప్ (20) -- జె.జె. నగర్, సూర్యాపేట.
2. బొడ్డు భరత్ (21) -- అన్నదురై నగర్, సూర్యాపేట.
3. పులుసు సాయి విశాల్ గౌడ్ -- వినాయక నగర్, సూర్యాపేట.
4. శీలం శ్రీకాంత్ లింగయ్య (24) -- వెంకటేశ్వర కాలనీ, సూర్యాపేట.
పరారీలో ఉన్న ప్రధాన నిందితులు:
1. బొంత అవినాష్. 2. సోమపంగు నాని వర్ధన్.
పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కేసులో నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:
గంజాయి వినియోగం యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య హెచ్చరించారు. గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, వినియోగం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై రామచంద్ర గౌడ్,, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీరాములు, G. వీరయ్య, అజ్గర్ అలీ, రామనర్సయ్య, కానిస్టేబుల్ కొండా రమేష్, చీ. నవీన్ లను పోలీసు అధికారులు అభినందించారు.

ప్రత్యేక విద్యార్థుల ప్రతిభకు వరంగల్ సీపీ ప్రోత్సాహం -- హ్యాండ్‌మేడ్ వస్తువుల కొనుగోలు







హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన ప్రత్యేక విద్యార్థులు, కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కల్యాణ్‌తో కలిసి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ గారు స్టాల్‌ను సందర్శించి, ప్రత్యేక విద్యార్థులు స్వయంగా తయారుచేసిన హ్యాండ్‌మేడ్ వస్తువులను కొనుగోలు చేశారు. విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. ప్రత్యేక విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు.అనంతరం ప్రత్యేక విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, ఎ ఆర్ అడిషనల్ డీసీపీ సురేష్, ఆర్ఐ (అడ్మిన్) సర్జన్ రాజ్, వెల్ఫేర్ ఆర్ఐ సతీష్, ఆర్ఐ శ్రీధర్ , మల్లికాంబ మనోవికాస కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అపస్మారక వ్యక్తికి తక్షణ సాయం.. బ్లూ కోల్ట్ సిబ్బందికి క్యాష్ రివార్డ్ ప్రకటించి అభినందించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్.



భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం .డయల్ 112కు వచ్చిన అత్యవసర సమాచారం మేరకు తక్షణమే స్పందించిన గణపురం బ్లూ కోల్ట్ పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సకాలంలో ప్రథమ చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు.శుక్రవారం మధ్యాహ్నం గణపురం మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన గుట్టం శ్రీను మూర్ఛ కారణంగా అపస్మారక స్థితిలో ఉన్నట్లు సమాచారం అందడంతో బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ పి.సి. మోహన్, హెచ్.జి. రాకేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.అత్యవసర సమయంలో సమయస్ఫూర్తితో స్పందించి బాధితుడికి సకాలంలో సహాయం అందించిన బ్లూ కోల్ట్ సిబ్బంది పి.సి. మోహన్, హెచ్.జి. రాకేష్‌లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించడంతో పాటు క్యాష్ రివార్డ్ అందించి ప్రోత్సహించారు. ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలుస్తూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఎస్పీ గారు పేర్కొన్నారు.

సైబర్ నేరాల పట్ల ఆప్రమత్తతే రక్షణ -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



వారం రోజుల వ్యవధిలో జిల్లాలో 23 సైబర్ ఫిర్యాదులు

ఆన్‌లైన్ కొనుగోళ్లు, యూపీఐ లావాదేవీలు, నకిలీ పెట్టుబడులు, ఓటీపీ మోసాలపై అప్రమత్తత అవసరం

అధిక లాభాలు, గిఫ్ట్ ఆఫర్లు, నకిలీ లోన్‌ల పేరుతో సైబర్ మోసాలు

సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతూ ప్రజల డబ్బును దోచుకుంటున్నారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఆన్‌లైన్ కొనుగోళ్లు, యూపీఐ లావాదేవీలు, నకిలీ పెట్టుబడి పథకాలు, ఓటీపీ మోసాలు, నకిలీ లోన్ ఆఫర్లు, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్ వంటి ఘటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గత వారం రోజుల వ్యవధిలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 23 సైబర్ ఫిర్యాదులు నమోదైనట్లు వెల్లడైంది. బాధితులు వివిధ రకాల సైబర్ మోసాలకు గురైనట్లు ఫిర్యాదులు అందాయి.

నమోదైన ఫిర్యాదుల్లో కొన్ని ఉదాహరణలు:

1. అనధికారిక UPI లావాదేవీల ద్వారా మోసం: ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడి అనుమతి లేకుండా బ్యాంకు ఖాతా నుండి రూ.5,500 నగదు బదిలీ అయినట్లు ఫిర్యాదు నమోదైంది.

2. ఆన్‌లైన్ కొనుగోలు మోసం: గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ ద్వారా వస్తువు కొనుగోలు చేయగా, డబ్బులు చెల్లించినప్పటికీ వస్తువు డెలివరీ చేయకుండా విక్రేత ఫోన్‌లకు స్పందించకపోవడంతో సుమారు రూ.8,020 మోసపోయినట్లు ఫిర్యాదు నమోదైంది.

3. నకిలీ లింకుల ద్వారా సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్: గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి ల్యాప్‌టాప్‌లో వచ్చిన అనుమానాస్పద లింకును క్లిక్ చేయడంతో అతని సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఇతరులకు నకిలీ సందేశాలు పంపుతున్నట్లు గుర్తించి ఫిర్యాదు చేశాడు.

4. టెలిగ్రామ్ ద్వారా సేవల పేరుతో మోసం: మావల పోలీస్ స్టేషన్ పరిధిలో టెలిగ్రామ్ ఛానల్ ద్వారా హ్యాండ్‌రైటింగ్ సేవలు అందిస్తామని నమ్మించి బాధితుడి నుంచి రూ.22,695 వసూలు చేసినట్లు ఫిర్యాదు నమోదైంది.

5. ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనల ద్వారా వ్యాపార మోసం: ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనను నమ్మి హోల్‌సేల్ దుస్తులు కొనుగోలు చేయగా, డబ్బులు చెల్లించినప్పటికీ వస్తువులు పంపకుండా, చెల్లించిన నగదును తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు రూ.31,887కు సంబంధించిన ఫిర్యాదు నమోదైంది.

6. నకిలీ పెట్టుబడి పథకాల ద్వారా మోసం: ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టెలిగ్రామ్ ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మించి బాధితుడి నుంచి పలుమార్లు నగదు పెట్టుబడిగా తీసుకొని, లాభాలు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదు నమోదైంది.సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దు.

బ్యాంకు వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్‌లను ఎవరికీ తెలియజేయవద్దు.

ఆన్‌లైన్ కొనుగోళ్లలో అధికారిక, నమ్మకమైన వెబ్‌సైట్లనే ఉపయోగించాలి.

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే ప్రకటనలను నమ్మవద్దు.

సోషల్ మీడియా ద్వారా వచ్చే ఉద్యోగాలు, వ్యాపారాలు, ఫ్రాంచైజీ ఆఫర్లను పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలి.అనుమానాస్పద లోన్ యాప్‌లను ఉపయోగించవద్దు.

తెలియని వ్యక్తులు చెప్పిన సూచనలతో మొబైల్‌లో అనుమానాస్పద అప్లికేషన్లు ఇన్‌స్టాల్ చేయవద్దు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలి.సైబర్ నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును గుర్తించి నిలిపివేసే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు పంపవద్దని సూచించారు.

బాధితులతో గౌరవప్రదంగా వ్యవహరించాలి... పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందించాలి

కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా





రామగుండం పోలీస్ కమిషనరేట్బాధితులు తమ సమస్యల కారణంగా తీవ్ర మానసిక వేదన, ఆందోళనలో ఉంటారని,వారిని మరింత ఇబ్బందులకు గురిచేయకుండా అత్యంత సున్నితత్వంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు.

శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడారు.కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని, న్యాయస్థానంలో కేసులను సమర్థవంతంగా వాదించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

కోర్టు సమన్లను సకాలంలో అందజేసి,వాటి వివరాలను జబుచీలో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. మూడు సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రొక్లమేషన్ ఆదేశాలను జబుచీలో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

ఫిర్యాదుదారులు, బాధితులు,సాక్షులు నిర్దిష్ట తేదీల్లో కోర్టుకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు, పక్కా ఆధారాల సేకరణ, సాక్షుల హాజరు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ద్వారా కన్విక్షన్ శాతం పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. బాధితులతో అత్యంత సున్నితత్వంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని, వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యత అని అన్నారు.

న్యాయ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దర్యాప్తులో ఏవైనా సమస్యలు లేదా జాప్యానికి కారణమయ్యే అంశాలు ఎదురైతే సంబంధిత ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్‌ల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారుల స్థాయిలో తగిన సూచనలు, సహకారం అందిస్తామని తెలిపారు.

సాక్షుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎలక్ట్రానిక్ ఆధారాలతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కూడా కేసుల నిరూపణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కేసుల దర్యాప్తును నిర్దిష్ట సమయంలో పూర్తి చేయడంతో పాటు, విచారణ త్వరితగతిన జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

దర్యాప్తు అధికారుల వైపు నుంచి ఎలాంటి నిర్లక్ష్యం లేదా లోపాలకు తావులేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.కోర్టు విచారణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా సంబంధిత మేజిస్ట్రేట్‌లతో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిస్థితిని వివరించాలని సూచించారు.

ప్రతి కేసులో న్యాయం జరిగేలా బాధితులకు భరోసా కల్పించడం, సాక్షులను రక్షించడం,దర్యాప్తు నుంచి న్యాయస్థానంలో విచారణ వరకు ప్రతి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు.కోర్టు విచారణలకు సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు తప్పకుండా ఉంటాయని పేర్కొన్నారు.తమ పనితీరు ద్వారా బాధితులకు న్యాయం చేస్తూ, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులను పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, తాండూర్ సీఐ దేవయ్య,సీసీఆర్‌బీ ఎస్ఐలు ఉపేందర్, వినీత,సీసీ సందీప్, కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం ....రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు అవకాశం -2026 ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



నేటి చర్చ : పెద్దపల్లి, నవంబర్ 07:ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR)-2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో SIR-2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ూ×=-2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

SIR-2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి తమ ఫారాలను సమర్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.నవంబర్ 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి ఓటరు జాబితాలో పేరు చేర్చుకోవాలని సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాలను ప్రదర్శించాలి

గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన (ూూణ) ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఆయా ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చకపోవడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.

ఈ వివరాలను ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబితాల్లోని వివరాలను పారదర్శకంగా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు.

ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు ఆన్‌లైన్ సౌకర్యం

ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు.ఈ సమావేశంలో ఎలక్షన్ డిటి విజయ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం -- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన

VB-G RAM G పథకం ద్వారా పశుగ్రాస సాగుకు 100 శాతం ప్రభుత్వ ఆర్థిక సహాయం పశువులు, మేకలు, గొర్రెలకు తాగునీటి తొట్ల నిర్మాణానికి అవకాశం



జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశుసంపదను సంరక్షించేందుకు VB-G RAM G పథకం కింద పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం (IFD) అమలు చేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల వ్యక్తిగత భూముల్లో, అలాగే ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో పశుగ్రాసాన్ని సాగు చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుందని పేర్కొన్నారు.ఐదు ఎకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమి కలిగి ఉండి, సాగు భూమికి బోరు, కాలువ, చెరువు లేదా ఇతర మార్గాల ద్వారా నీటి సౌకర్యం ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. పశుగ్రాసం సాగు చేసేందుకు ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.రైతులు తమ సొంత భూముల్లోనే పచ్చిమేతను పండించుకోవడం ద్వారా బయట నుంచి పశుగ్రాసం కొనుగోలు చేసే ఖర్చును తగ్గించుకోవచ్చని, పశువులకు నాణ్యమైన పచ్చిమేత అందించడం వల్ల వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాల ఉత్పత్తి పెరిగి రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని వివరించారు.పశుగ్రాస సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సామగ్రి ఖర్చులతో పాటు కూలీ ఖర్చులను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఒక ఎకరా విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేసేందుకు అంచనా వ్యయం రూ.18,882గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద ఎర్రచెంగల్, నక్కతోక గడ్డి, నీడ గడ్డి, ఉప్పు గడ్డి, ఈటి గడ్డి వంటి పశుగ్రాస పంటలను సాగు చేసుకోవచ్చని తెలిపారు.ఎల్‌నినో కరువు పరిస్థితుల్లో పశువులకు తాగునీటి కొరత ఏర్పడకుండా గ్రామ పరిధిలో VB-G RAM G పథకం కింద నీటి తొట్ల నిర్మాణానికి కూడా అవకాశం కల్పించినట్లు విద్యాచందన తెలిపారు. పశువులు నీరు తాగేందుకు 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల వెడల్పు, 0.6 మీటర్ల ఎత్తుతో నీటి తొట్లను నిర్మించేందుకు రూ.34,707 అంచనా వ్యయంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మేకలు, గొర్రెలకు నీటి సౌకర్యం కల్పించేందుకు 10 మీటర్ల పొడవు, 2 మీటర్ల వెడల్పు, 0.3 మీటర్ల ఎత్తుతో నీటి తొట్ల నిర్మాణానికి రూ.43,000 అంచనా వ్యయంగా నిర్ణయించినట్లు వివరించారు.ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశుసంపద సంరక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన కోరారు. నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వ్యక్తిగత భూముల్లో పశుగ్రాస సాగు, పశువులు, మేకలు, గొర్రెలకు తాగునీటి తొట్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకానికి సంబంధించిన మరిన్ని వివరాలు, దరఖాస్తుల సమర్పణ కోసం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాన్ని లేదా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె తెలిపారు.

కృష్ణవేణి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన ర్యాలీ - ముఖ్య అతిథిగా హాజరైన ACP మడత రమేష్.





నేటి చర్చ,రామగిరి, నవంబర్ 07:స్థానిక కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన సెంటినరీ కాలనీ లోని మార్కెట్ రోడ్ నుండి పాఠశాల వరకు సుమారు 600 మంది విద్యార్థిని, విద్యార్థులచే భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు రామగుండం ACP మడత రమేష్,మంథని జ× స్వామి , రామగిరి ూ× శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి ూజ్యూ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు ఇప్పటి అలవాటై యువత భవిష్యత్తు కోల్పోతుందని, విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు అలవాటై వారి భవిష్యత్తును అంధకారం లోకి వెళ్తున్నారని అలా కాకుండా విద్యార్థిని, విద్యార్థులు ఆటస్థలం లోని ఆటలకు అలవాటై ఆరోగ్య వంతంగా ఉండాలని, మంచిగా చదువుకుని చదువుతున్న పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు, వారి ఊరికి మంచి పేరు తీసుకు రావాలని తెలుపుతూ ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన కృష్ణవేణి పాఠశాల మేనేజ్ మెంట్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు మరియు డ్రగ్స్ భూతం అలంకరణ అబ్బాయి వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందించాలి------ జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, IPS





ఆయా కేసులలో బాధితులకు అండగా ఉంటూ పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం, విశ్వాసం పెంపొందించాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, IPS గారు సూచించారు.
శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు తన ఛాంబర్ లో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు.కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని, న్యాయస్థానంలో కేసులను సమర్థవంతంగా వాదించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.కోర్టు సమన్లను సకాలంలో అందజేసి,వాటి వివరాలను జబ్బుచీలో నమోదు చేయాలని ఆదేశించారుప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. మూడు సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రొక్లమేషన్ ఆదేశాలను జబ్బుచీలో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు,బాధితులు,సాక్షులు నిర్దిష్ట తేదీల్లో కోర్టుకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు, పక్కా ఆధారాల సేకరణ, సాక్షుల హాజరు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ద్వారా కన్విక్షన్ శాతం పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. బాధితులతో అత్యంత సున్నితత్వంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని,వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యత అని అన్నారు.న్యాయ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దర్యాప్తులో ఏవైనా సమస్యలు లేదా జాప్యానికి కారణమయ్యే అంశాలు ఎదురైతే సంబంధిత ఎస్ఐ,ఇన్స్పెక్టర్‌ల దృష్టికి తీసుకురావాలని,అవసరమైతే ఉన్నతాధికారుల స్థాయిలో తగిన సూచనలు,సహకారం అందిస్తామని తెలిపారు.సాక్షుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఎలక్ట్రానిక్ ఆధారాలతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కూడా కేసుల నిరూపణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కేసుల దర్యాప్తును నిర్దిష్ట సమయంలో పూర్తి చేయడంతో పాటు, విచారణ త్వరితగతిన జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు దర్యాప్తు అధికారుల వైపు నుంచి ఎలాంటి నిర్లక్ష్యం లేదా లోపాలకు తావులేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.
కోర్టు విచారణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా సంబంధిత మేజిస్ట్రేట్‌లతో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిస్థితిని వివరించాలని సూచించారు.ప్రతి కేసులో న్యాయం జరిగేలా బాధితులకు భరోసా కల్పించడం, సాక్షులను రక్షించడం,దర్యాప్తు నుంచి న్యాయస్థానంలో విచారణ వరకు ప్రతి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ అర్బీ ఇన్స్పెక్టర్ టాటా బాబు, అన్ని పోలీస్ స్టేషన్ ల కోర్టు డ్యూటీ అధికారులు,జిల్లా పోలీస్ కార్యాలయం, జోగులాంబ గద్వాల్ జిల్లా.

మద్యం మత్తులో డబ్బుల కోసం తల్లిదండ్రులను వేధించిన కుమారుడు.. అడ్డుకున్న తండ్రి చేతిలో కుమారుడు హత్య

బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు ఛేదన -- నిందితుడి అరెస్ట్
హత్యకు ఉపయోగించిన ఎరుపు రంగు తువ్వాలు స్వాధీనం -- కేసు వివరాలు వెల్లడించిన బిచ్కుంద సీఐ రవికుమార్



ఫిర్యాదుదారురాలు చాకలి విజయ తెలిపిన వివరాల ప్రకారం, ఆమె తమ్ముడు సురేష్ మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు. ఈ క్రమంలో 04.11.2026 తేదీ రాత్రి సుమారు 10:50 గంటల సమయంలో సురేష్‌కు, అతని తల్లిదండ్రులకు మధ్య గొడవ జరిగినట్లు తెలిపింది. ఆ సమయంలో తండ్రి కరుల శివరాములు బట్టతో సురేష్ మెడకు బిగించి గొంతు నులిమి హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. తన తమ్ముడిని హత్య చేసిన తండ్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేయగా, బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
బాన్సువాడ డీఎస్పీ శ్రీ పి. విట్టల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రవికుమార్, బిచ్కుంద ఎస్సై శ్రీ రాజు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా స్థానిక సమాచారం సేకరించి, సంఘటన స్థలాన్ని పరిశీలించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ నిందితుడిని గుర్తించారు.
కేసు వివరాల్లోకి వెళితే:
నిజామాబాద్ జిల్లా, పోతంగల్ మండలం, కల్లూరు గ్రామానికి చెందిన చాకలి విజయ తల్లిదండ్రులైన కరుల గంగమణి, కరుల శివరాం, ఆమె సోదరుడు సురేష్ బిచ్కుంద గ్రామంలో నివాసం ఉంటున్నారు. సురేష్ మద్యానికి బానిసై తరచూ మద్యం సేవించి డబ్బుల కోసం తల్లిదండ్రులను వేధిస్తూ కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు.
ఈ క్రమంలో 04.11.2026 తేదీ రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో సురేష్ మద్యం సేవించి ఇంటికి వచ్చి డబ్బుల కోసం తల్లిదండ్రులతో గొడవకు దిగాడు. డబ్బులు లేవని చెప్పడంతో తన తల్లిని గొంతు పిసికి వేధించసాగాడు. దీంతో ఆగ్రహానికి గురైన తండ్రి కరుల శివరాం తన వద్ద ఉన్న తువ్వాలును సురేష్ మెడకు చుట్టి చేతులతో బిగించి గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.
నిందితుడి పూర్తి వివరాలు:
కరుల శివరాం, నివాసం: బిచ్కుంద గ్రామం, కామారెడ్డి జిల్లా.
స్వాధీనం చేసుకున్న వస్తువులు:
నేరానికి ఉపయోగించిన ఎరుపు రంగు తువ్వాలును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో నిందితుడు కరుల శివరాంను అరెస్ట్ చేసి, తదుపరి చట్టపరమైన చర్యల్లో భాగంగా న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందని బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రవికుమార్ తెలిపారు.ఈ కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రవికుమార్, ఎస్సై శ్రీ రాజు మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు అభినందించినట్లు సీఐ రవికుమార్ తెలిపారు.

తుఫాన్ అనంతరం 14వ వార్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

ప్రజారోగ్యమే లక్ష్యంగా వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించిన కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి.



నేటి చర్చ :- అశ్వారావుపేట పట్టణంలోని 14వ వార్డులో మురుసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరద నీటి కారణంగా పరిసరాల్లో పేరుకుపోయిన బురద, వ్యర్థాలను తొలగించేందుకు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి స్వయంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. వార్డులోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, మురుగు నీరు నిలిచిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.తుఫాన్ అనంతరం దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.14 వార్డు ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి తెలిపారు.

ఓ బి సి కులాల లెక్కలు తేల్చండి - బీఎస్పీ డిమాండ్



నేటి చర్చ:- హుస్నాబాద్:దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో ఓబీసీల కుల గణన కూడా చేయాలని బీఎస్పీ పార్టీ తరుపున పక్షాన మోడీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓబిసి కులాల లెక్కలు చేయాలని బీసీ సంఘాలు గత 30,40 సంవత్సరాల నుండి డిమాండ్ చేశారు.దేశ జనాభాలో 50 నుంచి 60 శాతం ఉన్న బీసీలకు ప్రస్తుతం రిజర్వేషన్లు 27% మాత్రమే దక్కుతున్నాయని,ఇట్టి రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఐదు శాతం కూడా దాటడం లేదన్నారు.పార్లమెంట్, అసెంబ్లీలలో రిజర్వేషన్లే లేవని,దేశంలో ఐదు శాతం జనాభా లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా 10% మోడీ ప్రభుత్వం దొంగ చాటుగా చట్టాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు.ఇట్టి రిజర్వేషన్ల వల్ల బిసి నిరుద్యోగులు చాలా అవకాశాలు కోల్పోతున్నారని, సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాలు కోర్టుకు వెళ్లిన సందర్భంలో కచ్చితంగా ఓబీసీ కులాల డేటా ఉండాలని పలుసార్లు తెలిపిందన్నారు.12 వేల కోట్ల బడ్జెట్తో దేశంలో జన గణన చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీల కాలం మాత్రమే దరఖాస్తులో చేర్చారు. దేశంలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్ర ప్రభుత్వం 80 లక్షల కోట్ల బడ్జెట్లో 2, వేల కోట్లు కూడా కేటాయించడం లేదు. బిజెపి పార్టీ మొదటి నుంచి బీసీలకు వ్యతిరేకంగానే పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగానే ఈరోజు ఓబీసీ కాలం జనగణలో చేర్చడం లేదు. బీసీ విద్యార్థులు, బీసీ కుటుంబాలు బాగుపడాలంటే బిజెపి పార్టీలో నుండి బీసీలు బయటికి రావాలి. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు బీసీల మీద ప్రేమ ఉంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ ,ఎంపీ ఈటెల రాజేందర్ వెంటనే రాజీనామా చేయాలని బిఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.లేకపోతే వచ్చే ఎన్నికలలో బీసీలు బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎలగందుల శంకర్, వేల్పుల రాజు, మొగిలిపాక శ్రీనివాస్,మారిశెట్టిసుధాకర్ తదితరులు పాల్గొన్నారు

వ్యభిచార గృహంపై ఏహెచ్‌టీయూ, షీ టీమ్స్ దాడి.. ముగ్గురు మహిళలకు విముక్తి

ముగ్గురు నిందితుల గుర్తింపు.. ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం
షీ టీమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్





మహిళలను వ్యభిచార వృత్తిలోకి దింపుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.శుక్రవారం రాత్రి ఖమ్మం మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, (ఏహెచ్‌టీయూ) షీ టీమ్స్ బృందాలు సంయుక్తంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై దాడి నిర్వహించామని తెలిపారు.ఈ దాడిలో వ్యభిచార గృహంలో ఉన్న ముగ్గురు బాధిత మహిళలను పోలీసులు రక్షించడంతో ఈ అక్రమ కార్యకలాపాలతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించామన్నారు. వీరిలో నిర్వాహకులు, విటులు ఉన్నారన్నారు.
దాడి సందర్భంగా ఐదు స్మార్ట్‌ఫోన్లు, ఒక కీప్యాడ్ ఫోన్ కలిపి మొత్తం ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహిళల అక్రమ రవాణా, బలవంతపు వ్యభిచారం, మహిళలపై దోపిడీ వంటి నేరాలకు పాల్పడే వారిపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. మహిళల భద్రతకు భంగం కలిగించే ఎలాంటి అక్రమ కార్యకలాపాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లుతెలిపారు.ఈ దాడిలో ఏహెచ్‌టీయూ, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు. పి ఆర్ వో

ఎన్.హెచ్.ఎం ల సమ్మెకు హ్యూమన్ రైట్స్ మద్దతు



నేటి చర్చ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. శుక్రవారం రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం దగ్గర ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మెలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగినది రెగ్యులరైజేషన్,100% గ్రాస్ శాలరీ సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత ప్రమాద బీమా, 5% ఇంక్రిమెంట్ మొదలైనవి అలాగే, మహిళా విద్యోగులకు ప్రసూతి సెలవు దినాలు 180 రోజులు ప్రకటించాలిఎన్.హెచ్.ఎం ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలియజేస్తూ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారికి అండగా ఉంటుందని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కాల్వ సుధాకర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కన్వీనర్ మాతంగి రాధ, జాయింట్ సెక్రెటరీ శోభారాణి, జిల్లా ఇంచార్జ్ గడ్డం సామ్యూల్ ,కమిటీ సభ్యులు విజయలక్ష్మి, సంధ్య పాల్గొన్నారు.

ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్ విభాగాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధనను మరింత పటిష్టం చేయాలి





జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్ విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరికరాలు, నేర పరిశోధనలో వాటి వినియోగం, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఫింగర్ ప్రింట్ విభాగంలోని మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్, ఎంసీయూ, నాఫిస్ (NAFIS) తదితర సాంకేతిక వ్యవస్థల పనితీరును పరిశీలించారు. నేరస్థుల వేలిముద్రల సేకరణ, గుర్తింపు, నేర పరిశోధనలో వాటి ప్రాముఖ్యత గురించి సిబ్బందితో చర్చించారు. నేరస్థలాల నుంచి శాస్త్రీయ ఆధారాల సేకరణ, వాటి విశ్లేషణ, భద్రపరిచే విధానాలను పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన ఆధారాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు.నేర పరిశోధనలో శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా కేసుల ఛేదనలో మరింత ఖచ్చితత్వం, వేగం సాధించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ం

విధుల్లోనే కాదు.. సహోద్యోగి కష్టాల్లోనూ అండగా నిలిచిన సూర్యాపేట జిల్లా పోలీసులు..

అనారోగ్యానికి గురైన హోంగార్డు బాలకృష్ణ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం



సహోద్యోగుల కష్ట సుఖాల్లో ఒక కుటుంబంలా అండగా నిలవాలన్న జిల్లా ఎస్పీ గారి పిలుపుతో సూర్యాపేట జిల్లా పోలీసు సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఆయనను హైదరాబాద్‌లోని ప్రముఖ గ్లెనీగిల్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు సిబ్బంది, ఒక కుటుంబంలా ఏకమై తమ వంతు సహకారం అందించారు. అందరూ కలిసి సేకరించిన రూ.లక్ష నగదును చివ్వెంల ఎస్సై మహేశ్వర్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. సహోద్యోగి కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం పోలీసు కుటుంబంలోని ఐక్యత, మానవత్వానికి నిదర్శనమని ఈ సందర్భంగా ఎస్పి నరసింహ గారు, పోలీసు అధికారులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు రమేష్, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



దీపావళి శుభాకాంక్షలు

నేటి చర్చ : డిల్లీ, దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సైనికులతో కలిసి పండుగ జరుపుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు.

కత్తులు, గొడ్డళ్ళతో విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు :ఏసీపీ టాస్క్ ఫోర్స్



టాస్క్ ఫోర్స్ కార్యాలయం ఖమ్మం..కత్తులు, గొడ్డళ్ళతో విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న .. ఇద్దరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.
ఖమ్మం నగరం పంపింగ్ వెల్ రోడ్డు ప్రాంతానికి చెందిన దొడ్ల చరణ్, దమళ్ల సూర్య పైచట్టపరమైన చర్యల నిమిత్తం త్రీ టౌన్ పోలీసులు అప్పగిచామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పదునైన ఆయుధాలతో విన్యాసాలు చేస్తూ వాటి ద్వారా ఇతరులను భయభ్రాంతులకు గురిచేయడం, సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం వాటిని ప్రచారం చేయడం చట్టవిరుద్ధమైన చర్యలకు దారితీస్తుందని తెలిపారు. ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసుశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని, యువత ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పి ఆర్ వో

గురుకులంలో ర్యాగింగ్ కలకలం.. పదో తరగతి విద్యార్థిపై నలుగురి దాడి!




పెద్దపల్లి: గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య జరిగిన గొడవ దాడికి దారితీసింది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారం బాలుర గురుకులంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిపై నలుగురు తోటి విద్యార్థులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బ్లాంకెట్ విషయంలో మొదలైన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసినట్లు సమాచారం. ఈ క్రమంలో విద్యార్థి వీపు, ముఖంపై పిడిగుద్దులతో దాడి చేసినట్లు తెలుస్తోంది. గాయపడిన విద్యార్థికి ప్రిన్సిపాల్ ప్రథమ చికిత్స అందించారు. బాధితుడి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఎస్సై ఎంబడి శ్రీకాంత్ నలుగురు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గురుకులాల్లో విద్యార్థుల భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది.

అర్హులైన ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సమర్పించేందుకు మరో అవకాశం -- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి

నేటి చర్చ :- అశ్వారావుపేట.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారమ్‌లు తిరిగి అందని ASDD (Absent, Shifted, Dead and Duplicate) కేటగిరీకి చెందిన ఓటర్లకు మరోసారి అవకాశం కల్పించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లాలో ూూణణ కేటగిరీ కింద మొత్తం 1,32,785 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో మరణించిన వారు 31,187 మంది, నివాసం మారిన వారు 78,253 మంది, డూప్లికేట్ ఓటర్లు 14,305 మంది, అందుబాటులో లేని వారు 8,733 మంది మరియు ఇతర కేటగిరీకి చెందిన వారు 307 మంది ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత డీూలు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి, వారికి ఎన్యుమరేషన్ ఫారమ్‌లను అందజేసి, వాటిని పూర్తి చేసి సమర్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తారని తెలిపారు. ఫారమ్‌లను నేరుగా లేదా ECINET ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ అదే నివాసంలో ఉన్న ఓటర్లు అవసరమైన ూఅఅవఇబతీవ-దీతో, నివాసం మారిన ఓటర్లు కొత్త చిరునామా వివరాలతో ూఅఅవఇబతీవ-జ జతచేసి ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సమర్పించవచ్చని తెలిపారు. ఇప్పటికే SIR సమయంలో Form-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి ఎన్యుమరేషన్ ఫారమ్ సమర్పించాల్సిన అవసరం లేదని, డూప్లికేట్ నమోదులు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితాలో చోటు కోల్పోకుండా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (డీూాం) కూడా సహకరించాలని కోరారు. కావున, సంబంధిత ఓటర్లు తమ ప్రాంత డీూాలను సంప్రదించి, అవసరమైన ఫారమ్‌లు మరియు పత్రాలను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

అయోధ్యలో అంగరంగ వైభవంగా దీపావళి దీపోత్సవం 2026





అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని రామజన్మభూమి అయోధ్య నగరం దీపాల వెలుగులతో జిగేల్‌మంటోంది. శ్రీరాముడి రాకను స్మరించుకుంటూ నిర్వహించిన 10వ దీపోత్సవ వేడుకలు నవంబర్ 7న ఘనంగా జరిగాయి.
ముఖ్యాంశాలు:1. 30 లక్షల దీపాలు: సరయూ నది తీరంలోని రామ్ కీ పైడీ సహా 56 ఘాట్లలో సుమారు 30 లక్షల మట్టి దీపాలను వెలిగించారు.
2. 2100 డ్రోన్ల ప్రదర్శన: ఆకాశంలో 2,100 స్వదేశీ డ్రోన్లతో రామాయణ ఘట్టాలను అద్భుతంగా ప్రదర్శించారు.
3. సరయూ మహా హారతి: వేలాది మంది పాల్గొన్న మహా హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
4. శ్రీరామ పట్టాభిషేకం: శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడి అయోధ్యకు తిరిగి వచ్చిన ఘట్టాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
5. ప్రముఖుల హాజరు: ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్ పాల్గొన్నారు.
6. సాంస్కృతిక కార్యక్రమాలు: లేజర్ షో, రామాయణ ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు, బాణసంచా ప్రదర్శనలు నిర్వహించారు.
ప్రత్యేకత: 2025లో 26.17 లక్షల దీపాలతో నమోదైన రికార్డును అధిగమించే లక్ష్యంతో ఈ ఏడాది 30 లక్షల దీపాల కార్యక్రమం నిర్వహించారు.

సొంత ఇంటి కలలను నెరవేర్చిన ప్రజా పాలన ప్రభుత్వం

మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, పొన్నం

నేటి చర్చ :- హుస్నాబాద్:దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదల కలను ప్రజాపాలన ప్రభుత్వం సాకారం చేస్తోందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని పేర్కొన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో శనివారం నిర్వహించిన 'మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని లబ్ధిదారుల కుటుంబంతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. హుస్నాబాద్‌కు చెందిన పొన్నం కోమల--సమ్మయ్య ముదిరాజ్ దంపతులు దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో వారి నూతన గృహంలో నిర్వహించిన దీపావళి వేడుకలకు మంత్రి హాజరయ్యారు. లబ్ధిదారు కుటుంబానికి నూతన వస్త్రాలు అందించి, స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి బాణసంచా కాల్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.
2,500కు పైగా ఇళ్లలో దీపావళి సంబరాలు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500



ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 2,500కు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. 500 గుడిసెల స్థానంలో నూతన ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో పాటు, మధ్యలో నిలిచిపోయిన మరో 500 ఇళ్లకు, రెండో దశలో అదనంగా 1,000 ఇళ్లకు మంజూరు లభించిందని తెలిపారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు.
రెండో దశలో మంజూరైన ఇళ్లకు సంబంధించి మరో వారం, పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రకటించారు. రూఫ్ లెవల్‌కు చేరుకున్న లబ్ధిదారులు కూడా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ తమ సొంతింట్లో దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య



జరుపుకోవాలని ఆకాంక్షించారు.
సొంతింట్లో పండుగ చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. కోమల--సమ్మయ్య
ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు పొన్నం కోమల--సమ్మయ్య దంపతులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని తెలిపారు. ఈ ఏడాది సొంతింట్లో దీపావళి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ, భూక్యా ఉదయజ్యోతి, కొల్లి రవికిరణ్ దీపావళి శుభాకాంక్షలు

ప్రతి ఇంటా దీపావళి వెలుగులు నిండాలి.
ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి.

నేటి చర్చ :- అశ్వారావుపేటదీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ, బీ.ఆర్.ఎస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందరికి కాసాని పద్మ , భూక్యా ఉదయజ్యోతి, కొల్లి రవికిరణ్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరిలో కొత్త ఆశలు, సంతోషాలు నింపుతుందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని, ప్రతి కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



ఈ సందర్భంగా అశ్వారావుపేట పట్టణంలోని 7వ వార్డు





కౌన్సిలర్ కొల్లి రవికిరణ్, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ భూక్యా ఉదయజ్యోతి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండి శాంతి, సౌభాగ్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు.

హైదరాబాద్‌లో భారీ గంజాయి దందా గుట్టురట్టు.. మహిళా పెడ్లర్ అరెస్ట్!

9 ఏళ్లుగా గంజాయి వ్యాపారం.. 30 కేసులు.. 13 కేసుల్లో పరారీలో ఉన్న నిందితురాలు అరెస్ట్

హైదరాబాద్‌లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ కీలక చర్యలు చేపట్టింది. గత తొమ్మిదేళ్లుగా గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 51 ఏళ్ల కలపతి నీతూ బాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. నానక్‌రామ్‌గూడకు చెందిన ఆమెను నవంబర్ 6న మంగళ్‌హాట్ వైపు ఆటోలో ప్రయాణిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.
30 కేసుల్లో నిందితురాలు.. 13 కేసుల్లో పరారీ
పోలీసుల విచారణలో 2017 నుంచి 2026 వరకు ఆమెతో పాటు కుటుంబ సభ్యులపై వివిధ పోలీస్ స్టేషన్లు, ఎక్సైజ్ విభాగాల్లో సుమారు 30 చీణూా, ఎక్సైజ్ కేసులు నమోదైనట్లు వెల్లడైంది. వీటిలో 13 కేసుల్లో ఆమె పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పలుమార్లు అరెస్టయి బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా గంజాయి వ్యాపారం కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి.
గంజాయి, నగదు భారీగా స్వాధీనం
2023 ఆగస్టులో ఆమె కుమారుడి నుంచి 22 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కుటుంబానికి సంబంధించిన ఆస్తుల్లో సుమారు రూ.40 లక్షల నగదు గుర్తించారు. 2023 అక్టోబర్‌లో గచ్చిబౌలి పోలీసులు 7.5 కిలోల గంజాయి, రూ.5 లక్షలు స్వాధీనం చేసుకోగా, 2024 మార్చిలో మరోసారి 22 కిలోల గంజాయి, రూ.22



లక్షల నగదును పట్టుకున్నారు.
కోట్ల విలువైన ఆస్తులపై పోలీసుల దృష్టి
గంజాయి విక్రయాల ద్వారా అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు అనుమానిస్తున్న పోలీసులు.. లంగర్‌హౌస్‌లో రెండు జీ+3 భవనాలు, గచ్చిబౌలిలో ఒక జీ2 భవనం, నానక్‌రామ్‌గూడలోని నివాస నిర్మాణాలపై విచారణ జరుపుతున్నారు. గతంలో నిందితురాలు, కుటుంబ సభ్యులు, కుటుంబానికి చెందిన జయలక్ష్మి కిరాణా అండ్ జనరల్ స్టోర్ బ్యాంకు ఖాతాలను కూడా స్తంభింపజేసినట్లు వెల్లడించారు.
ఫోన్ వాడకుండా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నా..
గత కొంతకాలంగా పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో తరచూ నివాసాలు మారుస్తూ, మొబైల్ ఫోన్ వినియోగాన్ని కూడా తగ్గించినట్లు పోలీసులు తెలిపారు. అయినప్పటికీ ఈగల్ ఫోర్స్ టెక్నికల్ టీమ్ ప్రత్యేక నిఘా, సమాచార సేకరణతో ఆమె ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేసింది. ఆమె వద్ద నుంచి రూ.1,59,500 నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.
నిందితురాలిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ప్రస్తుతం గంజాయి సరఫరాదారులు, సహకరించిన వ్యక్తులు, ఆర్థిక లావాదేవీలు, ఆస్తులపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది.
ప్రజలకు ఈగల్ ఫోర్స్ విజ్ఞప్తి
యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈగల్ ఫోర్స్ సూచించింది. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరింది.
టోల్ ఫ్రీ నంబర్: 1908
వాట్సాప్: 87126 71111
మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి.
--- తెలంగాణ ఈగల్ ఫోర్స్

కోహెడ నూతన డిప్యూటీ తహసిల్దార్ - రాకేష్

సన్మానించిన పిడిశెట్టి రాజు

నేటి చర్చ :- హుస్నాబాద్/ కోహెడ : సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా భాద్యతలు చేపట్టిన డిప్యూటీ తహసీల్దార్ రాకేష్ ని ప్రముఖ సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు శనివారం వారిని శాలువతో సన్మానించి స్వాగతం తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో ఏ సమస్య ఉన్న సానుకూలంగా స్పందించి ఆ సమస్యని పరిష్కారం అయ్యేటట్టు చూడాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మంచి ఉద్యోగిగా పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షిశేచారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దీపావళి శుభాకాంక్షలు

ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి.
ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి.



నేటి చర్చ :-అశ్వారావుపేటదీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐక్యత, సోదరభావం మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండి సంతోషకరమైన వాతావరణం నెలకొనాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకాంక్షించారు. ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

మరణాన్ని జయించి.. అవయవదానంతో మరో నలుగురికి పునర్జన్మనిచ్చారు

#TGSRTC మెదక్ డిపో కండక్టర్ కుమ్మరి అనిత (42) గారు.





Press Release from SOTTO (Jeevandan) Telangana

Date: 07-11-2026

Mrs. Kummari Anitha w/o Kummari Anjaiah, 42 years old female resident of Gouthapur, Koudipally, Medak, Telangana. She is a bus conductor (TGSRTC) in **Medak Bus Depot**. She had been suffering from high blood pressure for the past two years. On 30th October 2026, she suddenly developed a severe headache, dizziness, and multiple episodes of vomiting, following which she collapsed at home. Immediately her family members shifted her to **NIMS Hospital in Hyderabad.** After emergency treatment the patient declared as the brain dead at NIMS on 06th November 2026.

Mrs. Kummari Anitha's husband (Mr. Kummari Anjaiah) made a heartfelt decision to donate her Kidneys and Corneas helping **four patients** in need.

Donated Organs: 04
- Kidneys - 02
- Corneas - 02

అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్‌లో ఆమె బ్రెయిన్ డెడ్ కాగా, పుట్టెడు దుఃఖంలోనూ భర్త అంజయ్య గారు ముందుకొచ్చి అనిత కిడ్నీలు, కళ్లను దానం చేయడం సమాజానికి ఆదర్శం. బతికినంత కాలం విధి నిర్వహణలో ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చిన ఆమె, తనువు చాలించినా ప్రాణదాతగా నిలిచి మానవత్వాన్ని చాటారు. సమాజానికి దిక్సూచిగా నిలిచిన అనిత గారికి ఘన నివాళులర్పిస్తూ.. వారి కుటుంబ త్యాగానికి సెల్యూట్!

బిఎస్ఎన్ఎల్ టవర్ విద్యుత్ షాక్ తో 5 పందుల మృతి
పందుల విలువ 70000 ఉంటాయని అంచనా

ములుగు జిల్లా ఏటూరునాగారం ప్రజాబలం ప్రతినిధి 07:ఏటూరు నాగారం మండల కేంద్రంలో నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్ విద్యుత్ షాక్ తాకడంతో ఐదు పందులు మృతి చెందినట్లు పందుల యజమాని సల్ల లక్ష్మయ్య సల్ల రాము తెలియజేశారు నిన్న సాయంత్రం పందుల కోసం వెతుకులాట చేయడంతో బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద విద్యుత్ షాక్ తలిగి మృతి చెందినట్లు తెలిపారు వెంటనే సంబంధిత బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ కు ఫోన్ చేసి తెలుపగా కరెంటు నిలిపివేసి పర్యవేక్షించగా ఎర్త్ తగిలి



మృతి చెందినట్లు తెలిపారు దీనితో బాధితులు మాకు నష్టపరారం చెల్లించాలని బి ఎస్ ఎన్ ఎల్ టవర్ నిర్వాహకులపై
పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

మర్పల్లి మండలం ప్రజలకు జై భవాని క్లాత్ వారి దీపావళి శుభాకాంక్షలు ప్రొప్రైటర్ వెంకట్ రామ్ బ్రదర్స్



వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం మర్పల్లి మండల ప్రజల అక్క చెల్లెళ్లకు అన్నదమ్ములకు నాయకులకు ప్రజలకు జై భవాని క్లాత్ ప్రొప్రైటర్ వెంకట్ రామ్ బ్రదర్స్ దీపావళి శుభాకాంక్షలు తెలియప రిచారు దీపావళి పండుగ అక్క చెల్లెళ్లతో సిరిసంపదలతో కొత్త వెలుగులతో ఘనంగా సంతోషంగా పండగ జరుపుకోవాలని మర్పల్లి జై భవాని క్లాత్ షోరూం ప్రొప్రైటర్ వెంకట రామ్ బ్రదర్ శ్రీకాంత్ తెలిపారు

పట్లూర్ గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు గ్రామ సర్పంచ్ పరుశురాం

వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ ప్రజలకు అనుబంధ గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియ పరచిన గ్రామ సర్పంచ్ పరుశురాం, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో కొత్త వెలుగులతో దీపావళి పండుగ ఘనంగా సంతోషంగా జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు



వికారాబాద్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి



వికారాబాద్ జిల్లా: వికారా బాద్ జిల్లా ప్రజలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థా పకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ కొండల్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు, వికారాబాద్ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కొత్త వెలుగులతో సంతోషంగా దీపావళి పండగ జరుపుకోవాలని వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ కొండల్ రెడ్డి తెలిపారు

షాద్‌నగర్‌లో ఇంటి దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

తాళం వేసిన ఇంట్లో చోరీ.. నిందితుడి అరెస్ట్..
బంగారు ఆభరణాలు స్వాధీనం
షాద్‌నగర్ సిఐ సీతారాం మీడియాకు వెల్లడి

రాత్రి వేళ తాళం వేసి ఉన్న ఇంటిని లక్ష్యంగా చేసుకుని బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించిన నిందితుడిని షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. సాంకేతిక ఆధారాలతో కేసును ఛేదించి, నిందితుడి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు షాద్‌నగర్ సిఐ సీతారాం మీడియాకు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈశ్వర్ కాలనీకి చెందిన రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి అనారోగ్యంతో ఉన్న తన మేనమామను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఇంటికి తాళం వేసి వెళ్లగా, అక్టోబర్ 2న తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో పాటు బీరువాలోని బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు



గుర్తించాడు. దీంతో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించిన పోలీసులు నవంబర్ 7న జగానాథ ప్రభు (32)ను అరెస్టు చేశారు. నిందితుడు ఇంటి ప్రహరీ దూకి లోపలికి ప్రవేశించి, ఇనుప రాడ్డుతో తాళాలు, బీరువా పగలగొట్టి ఆభరణాలు దొంగిలించినట్లు విచారణలో అంగీకరించాడని పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి బంగారు చెవి కమ్మలు, గొలుసులు, నల్లపూసల దండ, బ్రేస్‌లెట్ తదితర ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, డీసీపీ శిరీష రాఘవేంద్ర, ఏసీపీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, క్రైమ్ డీఎస్ఐ శివరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ మోహన్ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించారు. సిబ్బందికి ఉన్నతాధికారుల ద్వారా తగిన బహుమతులు అందించనున్నట్లు పోలీసులు తెలిపారు..

జోగిపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దు కుందాం

- **అందోల్ -జోగిపేట పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు**
- **అందోల్ - జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ (చిట్టిబాబు)**

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 07 చెడుపై మంచి చీకటిపై వెలుగు సాధించిన విజయానికి, ప్రతికగా జరుపుకునే దీపావళి,పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులునింపాలని , అందోల్ -జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు) ఆకాంక్షించారు, ఈ సందర్భంగా జోగిపేట పట్టణ ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు, హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు, ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు,



సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, వెళ్లి విరియా లని ఆకాంక్షించారు, జోగిపేట పట్టణాన్ని పరిశుభ్రంగా సుందరంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు, ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు, ప్రజలు నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వినియోగించాలని, తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచించారు, పర్యావరణానికి హాని కలగకుండా, కాలుష్య రహిత వాతావర ణంలో సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని కోరారు, పట్టణ అభివృద్ధి అనేది కేవలం పాలకవర్గం బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు, ప్రజల సహకారం ఐక్యత సామాజిక బాధ్యతతో జోగిపేటను, పరిశు భ్రమైన ఆరోగ్యకరమైన, ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దుకుం దామని,మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)పిలుపునిచ్చారు...

దళితులపై దాడులను అరికట్టాలి,దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

- **పి, మొగులయ్య మహనీయుల ఉత్సవ కమిటీ నాయకుడు**

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 07 : సంగారెడ్డి జిల్లా:దళిత మహిళలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకురక్షణ కల్పించాలి పి.మొగులయ్య, ఇటీవలకా లంలో దళితమహిళలపై దళిత ప్రజాప్రతినిధులు మరియు అధికారులపై జరుగుతున్న దాడులు అవమానకర ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకుడు పి, మొగులయ్య, అన్నారు,సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, ఆత్మగౌరవంతో జీవించే స్వేచ్ఛ ఉన్నప్పటికీ దళితులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు దళిత మహిళలపై



దాడులు చేయడం దళిత ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులను విధుల నిర్వహణలో అడ్డుకోవడం అవమానాలకు గురిచేయడం వంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామ నితెలిపారు, దళితులపై దాడులుచేసే వారిపై చట్టంకరి నంగా,వ్యవహరించాలి, బాధ్యులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బాధితులకు న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టి చట్ట ప్రకారం కఠిన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత మహిళలకు దళిత ప్రజా ప్రతినిధులకు అధికారులకు తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు,దళితుల ఆత్మగౌరవంపై దాడి అంటే సమాజ న్యాయంపై దాడిఅణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కుల వివక్షకు తావులేని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పి, మొగులయ్య, పిలుపునిచ్చారు..

పుచ్చుపళ్ళు కాకుండా క్రాన్‌బెర్రీ జ్యూస్ మోల్ప చేస్తుందా, నిపుణులు ఏమంటున్నారంటే

దంతాలపై బ్యాక్టీరియా పెరిగితే అది కేవలం దంత ఆరోగ్యాన్ని నోటి శుభ్రతనే దెబ్బతీయదు. మన ఆరోగ్యాన్ని కూడా పాడుచేస్తుంది. అలా కాకుండా ఉండేందుకు చాలా మంది ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటారు. ఏ టూత్‌పేస్ట్ వాడాలి, మరే మౌత్ వాష్ మంచిదంటూ వెతుకుతుంటారు. వీటితో పాటు దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సరైన డైట్ కూడా ఫాలో అవ్వాలి. దంత ఆరోగ్యాన్ని కాపాడే ఫుడ్స్ తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జ్యూస్ కూడా దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో హెల్ప్ చేస్తుందని చెబుతున్నారు సైంటిస్టులు. అదే క్రాన్‌బెర్రీ జ్యూస్.నోటి శుభ్రత, దంతాలని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే, దంతాలపై బ్యాక్టీరియా పెరిగితే అది నోటి ఆరోగ్యాన్ని దెబ్బతీసి బాడీలోని ఇతర భాగాలపై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దంతాలపై హానికరమైన బ్యాక్టీరియా పెరిగినప్పుడు పుచ్చుపళు ళ ఏర్పడడం, చిగుళ్ళ సమస్యలు, నోటి దుర్వాసన వంటి సమస్యలు వచ్చి చివరికి పళ్ళు ఊడిపోతాయి. అలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు ముందునుంచే జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిది. కేవలం ఓరల్ కేర్ తీసుకుంటే సరిపోదు. మనం లోపలి నుంచి దంతాలని కాపాడే ఫుడ్స్, విటమిన్స్‌ని తీసుకోవాలి. అలాంటి వాటిలో క్రాన్‌బెర్రీ జ్యూస్ ఉందంటున్నారు సైంటిస్టులు.

యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ చికాగోకి చెందిన శాస్త్రవేత్తలు స్వచ్ఛమైన క్రాన్‌బెర్రీ జ్యూస్ తీసుకుంటే దంతాలపై హానికరమైన బ్యాక్టీరియా నుండి పంటిని కాపాడుతుందనే విషయంపై పరిశోధనలు జరిపారు. ఇందులో కొన్ని ఆశ్చర్యపరిచే విషయాలు తెలిశాయి.క్రాన్‌బెర్రీ జ్యూస్‌ని ఇప్పటికే మూత్రనాళ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేయడానికి చాలా మంది సజెస్ట్ చేస్తుంటారు. దీనికి కారణం అందులోని ప్రోయాం థోసైనిడిన్స్ అనే సమ్మేళనాలు. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కాబట్టి. ఇవి ఈ.కోలి సహా కొన్ని రకాల బ్యాక్టీరియా కణాలకు అంటుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. ఈ బ్యాక్టీరియా ఆహారం, డ్రింక్స్‌లోని చక్కెరని ఆహారంగా తీసుకుని యాసిడ్స్‌ని రిలీజ్ చేస్తాయి. ఆ యాసిడ్స్ దంతాల ఎనామెల్‌ని బలహీన పరిచి కావిటీస్‌కి కారణమవుతాయి.కొంతమంది పెద్దవారు,



చిన్నవారిని పరిశోధనకి ఎంచుకున్న శాస్త్రవేత్తలు వారిని స్వచ్ఛమైన క్రాన్‌బెర్రీ జ్యూస్‌ని పుక్కిలించమని చెప్పారు. అలా చేయడంవల్ల పెద్దవారిలో పాచి బ్యాక్టీరియా పెరగడం 44 శాతం తగ్గిందని, అదే పిల్లల్లో 33 శాతం తగ్గినట్లుగా గుర్తించారు. దీనిపై పరీక్ష జరిపిన కొన్ని ముఖ్య విషయాలని చెబుతున్నారు.

క్రాన్‌బెర్రీ జ్యూస్ మన దంతాలకి ఎన్నో లాభాలని అందిస్తుందని చెబుతున్నారు పరిశోధకులు. స్వచ్ఛమైన తీపిని లేని ఈ క్రాన్‌బెర్రీ జ్యూస్ దంతాలపై పాచి పేరుకుపోవడాన్ని నెమ్మదింపజేసి దంతక్షయానికి కారణమయ్యే యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తుందని పరిశోధనల్లో తేలింది. ఈ జ్యూస్‌లో నోటి ఆరో గ్యాన్ని కాపాడే సహజ సమ్మేళనాలు ఉన్నట్లుగా పరిశోధకులు చెబుతున్నారు.అయితే, క్రాన్‌బెర్రీ జ్యూస్ తాగే ముందు ఏది పడితే అది తాగొద్దు. స్వచ్ఛమైన అందులోనూ పంచదార కలపని జ్యూస్‌ని తీసుకుంటేనే బెనిఫిట్స్ ఉంటాయని పరిశో ధకులు చెబుతున్నారు. ఈ జ్యూస్‌తో పుక్కిలించడం వల్ల పిల్లలు, పెద్దల దంతాలపై ప్లాక్ ఉత్పత్తి తగ్గినట్లు గుర్తించినప్పటికీ, పూర్తి వివరాలకోసం మరిన్ని అధ్యయనాలు అవసరమని చెబుతున్నారు.

క్రాన్‌బెర్రీ జ్యూస్ తాగడం వల్ల దంతాలపై పాచి పేరుకు పోవడం తగ్గుతుంది. అయితే, కేవలం దీని వల్ల సమస్య తగ్గదు. స్వీట్స్, చాక్లెట్స్ వంటివాటిని తక్కువగా తినడం, రోజు కి రెండుసార్లు బ్రష్ చేయడం, రెగ్యులర్‌గా డెంటల్ చెకప్స్, ప్లాసింగ్ వంటి వాటిని డెండల్ డాక్టర్ సజెస్ట్ చేసిన ట్లుగా ఫాలో అయితే మన నోటి, దంత ఆరోగ్యాన్ని కాపా డుకోవచ్చు.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.??

ఈ నెల 19 నుంచి ఉచిత చీరల పంపిణీ - రేషన్ కార్డుంటే చాలు - ఈసారి రంగు మారింది



హైదరాబాద్:తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. దీనిని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాజధాని శివార్లలోని మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.చీరల పంపిణీ పథకానికి రూ.334 కోట్లు కేటాయింపు

రాష్ట్రంలో 2026 సంవత్సరానికి ఉచిత చీరల పంపిణీ పథకం కోసం ప్రభుత్వం రూ.334 కోట్లను కేటాయించింది. గతంలో చీరలు పాల పిట్ట రంగులో ఉండగా, ఈసారి ఎరుపు జరీ అంచుతో కూడిన చిలక పచ్చ రంగును ఎంపిక చేశారు. ఏప్రిల్ నుంచి సిరిసిల్లతో పాటు మరో 13 కేంద్రాల్లో చీరల ఉత్పత్తి ప్రారంభమైంది. మొత్తం 95 లక్షల మందికి పంపిణీ చేయాలన్న లక్ష్యంతో, ఇప్పటి వరకు 65 లక్షల చీరలను తయారు చేశారు.ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొనిఈ చీరలను ఇప్పటికే జిల్లాలకు పంపారు. దాదాపు 2 నెలల క్రితమే సగానికి పైగా చీరలు సిద్ధమైనప్పటికీ, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 19న చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో దీనికి ఆమోదం తెలిపారు.చీరల పంపిణీ కోసం ప్రత్యేక యాప్తెల్ల రేషన్?కార్డులు ఉన్న కుటుంబాల్లోని మహిళలకు వారం రోజుల పాటు ఈ చీరలను పంపిణీ చేయనున్నారు. చీరల పంపిణీ కోసం ఓ ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేశారు. మహిళలు పంపిణీ కేంద్రాలు లేదా ఇళ్ల వద్ద పంచాయతీ అధికారులకు తమ ఆధార్ కార్డులను చూపించాలి. యాప్ ద్వారా ఫొటో తీసి, వివరాలను ధ్రువీకరించిన తర్వాత చీరలను పంపిణీ చేస్తారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది, సెర్ప్? ఉద్యోగులకు ప్రభుత్వం పంపిణీ బాధ్యతలను అప్పగించింది.అధికారులకు సూచనలు ఇందిరమ్మ చీరల పంపిణీపై ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. అర్హులైన మహిళందరికీ ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు తెలిపారు. మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని స్పష్టం చేశారు. సాంకేతికతను మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

పాత గుడ్డలతో తయారు చేసిన బెడ్ షీట్స్‌ను రేవంత్ రెడ్డి మనవడు కప్పుకుంటాడా..?



హైదరాబాద్ :గురుకుల టెండర్లను టెస్కో ద్వారానే ఇవ్వాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్లజ్జగా, నిస్సిగ్గుగా ఒక దోపిడీ వ్యవస్థను ఎట్ల నడుపుతుందనడానికి సోదాహరణంగా మీకు పత్రికా సమక్షంలో ఇవన్నీ ముందు పెట్టాలమన్నారు.మన చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రం (కార్పెట్). మరమగ్గాల మీద పాత వస్త్రాలను రీసైకిల్ చేసి తద్వారా యార్‌ను తయారు చేసిన వస్త్రం. దాదాపు ఇది రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది పేదింటి బిడ్డలకు కార్పెట్లుగా ఇచ్చే పథకం ద్వారా అటు చేనేత కార్మికుల నుంచి ఇటు మఫత్‌లాల్ గుజరాత్‌కు చెందిన కంపెనీ, రకరకాల కంపెనీల దగ్గర నుండి తీసుకున్నారు. వాళ్లేమో సిల్క్ మిక్స్‌డ్ రీసైకిల్డ్‌తో తయారు చేసిన కార్పెట్ ఒకటి.. మన తెలంగాణ చేనేత కార్మికులు కష్టించి సాంచల మీద గంటల తరబడి కాళ్లు, చేతులు ఆడిస్తూ వాళ్లకున్న సృజనా త్మకత, మేధా శక్తిని మొత్తం కలగలిపి తయారు చేసిన కార్పెట్ ఇంకోటి.. ఇంకోటేమో బొచ్చు అంటుకుంటదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ వివరించారు.

రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్‌రెడ్డికి మెమొరీ లాస్.



హైదరాబాద్ : రేవంత్ రెడ్డి తమ్ముళ్లకు ఇంత ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్ బీఆర్ ఎస్ నాయకులు మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తమ్ముళ్ల ఆస్తుల గురించి అసలు విషయం చెప్తా మీకు.. 2023లో బిజినెస్ స్టాండర్డ్ పేపర్‌లో వచ్చిన జాబితా ఇది.. హెచ్ డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక నోటీస్ ఇచ్చింది. పేపర్‌లో ఎగవేతదారులది నోటీస్ ఎప్పుడొస్తది.. మొదట సమాచారమిస్తరు.. ఒకసారి ,రెండుసార్లు ఫోన్ చేస్తరు బ్యాంకుల వాళ్లు నువ్వు అప్పు తీసుకున్నవ్.. పైసలు కట్టు అంటరు. తర్వాత మెయిల్స్ వస్తది.. ఆ తర్వాత మనుషులను పంపుతరు.. ఆ తర్వాత ఇట్లా పేపర్లు వస్తయన్నారు.అనుముల కొండల్ రెడ్డి ఇంటికి నోటీస్ పెట్టారు.. రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. గచ్చిబౌలి, శేరిలింగంపల్లిలోని 300 గజాల జాగా తనఖా పెట్టి రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. ఎప్పుడిస్తవ్ వాపస్ అని హెచ్‌డీఎఫ్‌సీ ఇంత పెద్ద అడ్వర్టైజ్‌మెంట్ వేసిందని మన్నె క్రిశాంక్ తెలిపారు. 2023లో మీరు తీసుకున్న రూ.2.89 కోట్లు అప్పు తీర్చడానికి డబ్బులు లేవు కానీ.. ఇవాళ మీరు 50 వేల కోట్ల ఆస్తులు ఎట్లా నిర్మాణం చేస్తరు.. ఎట్లా రక్షణ వైమానిక శాఖ చైర్మన్ అయిపోతవు.. ఎట్లా నీకు రూ.200 కోట్ల జాగాను ప్రభుత్వం ఇస్తది.. ఇంకా దారుణమేంటంటే.. ఇది 2025 కోర్టు డాక్యుమెంట్.. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ వర్సెస్ అనుముల కొండల్ రెడ్డి బ్రదర్ ఆఫ్ చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి. ఈ ఆర్డర్ వచ్చింది 2025 నవంబర్ 26. ఈ కేసు ఏంటంటే..రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి ఇన్‌కం ట్యాక్స్ ఎగ్గొట్టేసి.. ఇన్‌కం ట్యాక్స్ కట్టకుండా కొన్ని సంవత్సరాలు దాటవేస్తుంటే.. ఆస్తులు పెరుగుతుంటే ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ కేసు వేశారు.

ధరణి అక్రమాలపై సీఐడీ కీలక ఆపరేషన్ - 9 మంది అరెస్ట్



హైదరాబాద్ :తెలంగాణలో ధరణి పోర్టల్ భూ రికార్డుల అక్రమాల వ్యవహారంపై సీఐడీ తన దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో తాజాగా మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. తొలుత నలుగురిని అరెస్ట్ చేసిన సీఐడీ, తాజా చర్యలతో ఈ కేసులో ఇప్పటివరకు బాధ్యులైన తొమ్మిది మందిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లయింది. ధరణి అక్రమాల గుట్టు రట్టు చేసేందుకు సీఐడీ అధికారులు రెండు రోజుల పాటు (గురువారం రాత్రి, శుక్రవారం) రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఇందుకోసం 15 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ధరణి పోర్టల? అక్రమాలపై ఆరా!రాజధాని హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి, గజ్వేల్ తదితర కీలక ప్రాంతాల్లో ఈ సోదాలు సాగాయి. ధరణి పోర్టల్ రోజువారీ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన ఆపరేటర్లను, డేటా ఎంట్రీ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని సీఐడీ అధికారులు క్షుణ్ణంగా విచారించారు. పోర్టల్‌లోకి అక్రమంగా లాగిన్ అయి, విలువైన భూముల యాజమాన్య హక్కులను మార్చినట్లు సీఐడీ ప్రాథమికంగా ఆధారాలు సేకరించింది. సీఐడీ ప్రాథమిక విచారణ అనంతరం వీరిలో నలుగురి పాత్రపై స్పష్టత రావడంతో వారిని అరెస్ట్ చేసింది.ముఖ్యంగా న్యాయస్థానాల్లో ఉన్న కోర్టు కేసులు, కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఆసరాగా చేసుకుని రికార్డుల్లో అక్రమ మార్పులు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు అత్యంత విలువైన భూదాన్ భూములకు అక్రమంగా బై నంబర్లు సృష్టించి, వాటి యాజమాన్య హక్కులను ఇతరులకు కట్టబెట్టిన ఉదంతాలపై సీఐడీ దర్యాప్తు బృందాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. అయితే ఈ ఆపరేషన్ గురించి సీఐడీ ఉన్నతాధికారులు గోప్యతను పాటిస్తున్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో ఈ అంశానికి సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.దర్యాప్తు వేగవంతం చేసిన సీఐడీఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ కోసం సీఐడీ డీజీ చారుసిన్హా నేతృత్వంలో ఏడుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెలుగు చూసిన డిజిటల్ ఆధారాలు, ఐపీ అడ్రస్‌లు, పోర్టల్ లాగిన్ హిస్టరీ ఆధారంగా ఈ కమిటీ దర్యాప్తును వేగవంతం చేసింది. రికార్డుల మార్పు వెనక ఉన్న అసలు సూత్రధారులు, పాత్రధారుల చిట్టాను బయటకు తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.సీఐడీ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుండటంతో ఈ వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు, అక్రమార్కుల పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. చేశారనే విషయంలో డిజిటల్ ఫుట్‌ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ఆడిట్‌లో కనుగొన్నట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే సీఐడీ తాజా ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం.

ఫుట్‌పాత్ జీవనం నుంచి ముఠా నాయకుడిగా - సంపన్న కాలనీలే 'బ్రూస్‌లీ' టార్గెట్



హైదరాబాద్ పనికోసమని నగరానికి వచ్చిన అతనికి ఏ ఉపాధి దొరకలేదు. దీంతో ఫుట్ పాత్‌లపై జీవిస్తూ పని కోసం పగలంతా వివిధ ప్రాంతాల్లో తిరిగేవాడు. అలా తిరుగుతూ పలు ప్రాంతాల రూట్‌మ్యాప్‌పై పట్టు సాధించాడు. అలా ఎక్కువగా అతని చూపు సంపన్నులుండే కాలనీలను ఆకర్షించింది. ఒకరి కింద పని చేయడం ఇష్టం లేని అతను సొంతంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకున్నాడు. అంతే ఇక అతను పట్టిందల్లా బంగారమే అయ్యింది. జేబులు రూ.లక్షల కట్టలతో నిండాయి. అలా తన చేతివాటంతో ముఠా నాయకుడిగా చలామణీ అవుతూ పోలీసులకు కొరకరాని కొయ్యగా తయారయ్యాడు. ఎన్నిసార్లు జైలుకెళ్లొచ్చినా బుద్ధి మార్చుకోకుండా పదే పదే దొంగతనాలకు పాల్పడుతున్నాడు. అలా తన చేతివాటంతో మరోసారి పోలీస్ రికార్డుల్లో తన పేరు ఎక్కించుకున్నాడు. పోలీసులకు కొరకరాని కొయ్యగా మారిన ఆ కేటుగాడు ఎవరు? అతగాడి గురించి పోలీసులు ఏం చెబుతున్నారుతాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలుఉపాధి వేట కోసం కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వచ్చిన అతను చేతివాటానికి అలవాటు పడ్డాడు. ఓసారి తప్పు చేసి జైలుకెళ్లినా, బుద్ధి మార్చుకుని సక్రమంగా ఉంటాడనుకుంటే జైలునే తన అడ్డగా మార్చుకుని ముఠా ఏర్పాటు చేసుకున్నాడు. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా రూ.లక్షల సొమ్ము కాజేశాడు. దారి దోపిడీలతో చెలరేగిపోయాడు. పీడీ యాక్ట్ కింద శిక్ష అనుభవించాక కూడా బయటకు వచ్చి మళ్లీ అదే తీరుతో పోలీసులకు కొరకరాని కొయ్యగా మారాడు. బ్రూస్‌లీ గ్యాంగ్ పేరుతో అంతర్రాష్ట్ర దొంగల ముఠాగా మారాడు. సరిగ్గా మూడు నెలల క్రితం ఓ దారిదోపిడీ కేసులో పట్టుబడ్డ బ్రూస్‌లీ అలియాస్ దార్ల నెహెమ్యా మరోసారి హైదరాబాద్ నగరంలో చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరాడు.బంగారు ఆభరణాలు, లక్షన్నర నగదు మాయంఅక్టోబర్ 31న సికింద్రాబాద్ అల్వాల్‌లోని జానకీనగర్ కాలనీలో నివాసముండే నరసింహమూర్తి తన కుటుంబంతో కలిసి దమ్మాయిగూడలోని తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లాడు. ఉదయాన్నే ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో స్థానికుడు అతనికి సమాచారమిచ్చాడు. తిరిగొచ్చిన నరసింహమూర్తి ఇంటి పరిస్థితిని చూసి నిర్ఘాంతపోయాడు.ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో బంగారు ఆభరణాలు, రూ.లక్షన్నర నగదు మాయమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇంటి సమీపంలోని సీసీ కెమెరాల ఆధారంగా ఇది బ్రూస్‌లీ గ్యాంగ్ పనేనని నిర్ధారించారు. బ్రూస్‌లీ మరో ఎపాల్పడి పోలీసులను ఆశ్చర్యపరిచాడు. ఇతనిపై దాదాపు 60కి పైగా కేసులున్నాయి.

డిఫెన్స్ మద్యం అక్రమ దందాలో భార్యాభర్తలు.. ఆల్వాల్‌లో గుట్టురట్టు



హైదరాబాద్, నవంబర్ 7: నగరంలోని ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాజీ సైనికుల కోటా మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డిఫెన్స్ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈరోజు(శనివారం) ఆల్వాల్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.2.11 లక్షలు ఉంటుందని అంచనా.మొదటి కేసులో సరస్వతీనగర్ లోతుకుంటలో మన్యం నాగప్రసన్న, రామాంజనేయులు ఇంట్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాలపై సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. ఇంట్లో నుంచి దాదాపు 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. భర్త రామాంజనేయులు డిఫెన్స్ క్యాంటీన్ నుంచి మద్యం తీసుకొస్తుండగా.. వాటిని భార్య నాగప్రసన్న విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. భార్య నాగప్రసన్నను అరెస్ట్ చేసి... మద్యం అక్రమంగా విక్రయిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో నిందితులను ఆల్వాల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అధికారులు అప్పగించారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు.. డిఫెన్స్ కోటా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన ఏఆర్ కానిస్టేబుల్.. అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7:

భార్యను అతికిరాతకంగా హత్య చేసిన ఏఆర్ కానిస్టేబుల్‌ను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రోహిత్ రాజు (శనివారం) మీడియాకు వెల్లడించారు. కొత్తగూడెం ప్రగతినగర్‌లో నివాసముంటున్న ఏఆర్ కానిస్టేబుల్ బొడా నరేందర్ ఈనెల 3న భార్య భవానిని హత్య చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆపై మృతదేహాన్ని గోదావరి నదిలో పడేసినట్లు చెప్పారు. అతడు ఉంటున్న అద్దె ఇంట్లో భార్య గొంతును చున్నీతో బిగించి చంపేశారని అన్నారు. తండ్రి బొడా హరిలాల్ సహాయంతో ద్విచక్ర వాహనంపై డెడ్‌బాడీని తీసుకెళ్లి భద్రాచలం బ్రిడ్జి వద్ద గోదావరిలో పడేసినట్లు వెల్లడించారు.మృతదేహాన్ని తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయినట్లు ఎస్పీ తెలిపారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు. గోదావరిలో భవాని మృతదేహాన్ని గుర్తించి శవ పరీక్ష నిమిత్తం భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. అలాగే నిందితుడు నరేందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడి తండ్రి బొడా హరిలాల్ పరారీలో ఉన్నాడని.. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.ఈ కేసు వేసినప్పుడు ఎందుకు కట్టలేదు.. ఎందుకు అప్పీలు చేయలేదని అంటే కారణం ఏం చెప్పారో తెలుసా..? రేవంత్ రెడ్డి తమ్ముడు రక్షణ వైమానిక శాఖ చైర్మన్, టెసరాక్ట్ కంపెనీ చైర్మన్, కొండల్

ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ - ఈసారి ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధి!



హైదరాబాద్ :ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్? విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించే దిశగా వార్షిక పరీక్షల మధ్య వ్యవధి పెంచాలని సర్కారు ప్రాథమికంగా నిర్ణయించింది. ప్రస్తుతం ఒకరోజు ప్రథమ, మరో రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రతి ఎగ్జామ్?కు కనీసం ఒకరోజు వ్యవధి లభిస్తోంది. అయితే దీన్ని 2 రోజులకు పెంచాలన్నది ప్రభుత్వ యోచన.

ఈ మేరకు సాధారణ పద్ధతిలో ఒక టైమ్? టేబుల్, ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధితో మరో షెడ్యూల్?ను ఇంటర్? బోర్డ్? ప్రతిపాదించింది. దీనివల్ల పాఠ్యాంశాల పునశ్చరణకు సమయం లభిస్తుందని, విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తారని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. ఈ మేరకు వ్యవధి ఉండే టైమ్? టేబుల్?కు ఆమోదం లభించవచ్చని సమాచారం. వచ్చే ఏడాది ఫిబ్రవరి 24న పరీక్షలు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఎక్కువ వ్యవధి వల్లే ఫలితాల్లో ఉత్తీర్ణతగత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 13న ముగిశాయి. నెల రోజుల సమయం తీసుకున్నారు. పండుగలు రావడంతో ఒకటి రెండు సబ్జెక్టులకు నాలుగైదు రోజుల వ్యవధి కూడా లభించింది. పదో తరగతికి అంత వ్యవధి అవసరం లేదన్న విమర్శలు, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా విద్యాశాఖ వెనక్కి తగ్గలేదు. దాని కారణంగానే 95.15 శాతం మంది ఉత్తీర్ణుల య్యారని, అంతకు ముందు సంవత్సరంతో పోల్చుకుంటే ఉత్తీర్ణత 2.37 శాతం విద్యాశాఖ సమర్థించుకుంది.ఇప్పుడు రాయబోయే ఇంటర్?లోనూ పరీక్షల వ్యవధి పెంచాలన్నది విద్యాశాఖ ఆలోచన. ఇంటర్ విద్యార్థుల్లో ఎక్కువ మంది డిసెంబర్ లేదా సంక్రాంతి పండుగ వరకు జేఈఈ, నీట్? పరీక్షలకు సిద్ధమవుతుంటారు. వార్షిక పరీక్షల మధ్య వ్యవధి ఉండటం వల్ల విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సులభమవుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు పదో తరగతి పరీక్షల మధ్య వ్యవధిని కుదించాలని టీచర్లు కోరుతున్నారు. విద్యార్థులకు నిపుణుల సూచనలివేవిద్యార్థులు పరీక్షలకు ముందు ఆందోళనకర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వొద్దు. ఒత్తిడికి గురికావొద్దు. పరీక్షలను సులువుగా రాస్తామనే భావనతో ముందుకు సాగాలి. ముందుగా కఠిన అంశాలపై దృష్టి పెట్టాలి. పునశ్చరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఏయే పాఠ్యాంశాలు చదివితే ఎక్కువ మార్కులు వస్తాయో వాటిపై దృష్టి పెట్టాలని అధ్యాపకులు సూచిస్తున్నారు. లక్ష్యం మరవకుండా నిత్యం సాధన చేస్తే శతశాతం ఫలితాలు వస్తాయని చెబుతున్నారు.

పాంటింగ్ రికార్డు బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ!

న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు.. ఏడడుగుల ఇన్నింగ్స్‌తోనే చరిత్ర సృష్టించిన రన్‌మెషీన్



న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును అధిగమించి, వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన రెండో వన్డేలో కోహ్లీ కేవలం 7 పరుగులే చేసినప్పటికీ చారిత్రక ఘనత సాధించాడు. **1,978 పరుగులతో అగ్రస్థానం**ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ, రికీ పాంటింగ్ చెరో 1,971 పరుగులతో సమానంగా ఉన్నారు. రెండో వన్డేలో కోహ్లీ ఒక పరుగు సాధించగానే పాంటింగ్ రికార్డును అధిగమించాడు. న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు 38 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 1,978 పరుగులు సాధించాడు. ఇందులో ఏడు సెంచరీలు, 11 అర్ధసెంచరీలు ఉన్నాయి. 56.51 సగటుతో అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తున్నాడు. **పాంటింగ్, సచిన్‌ను వెనక్కి నెట్టి..**న్యూజిలాండ్‌పై అత్యధిక వన్డే పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. రికీ పాంటింగ్ 1,971 పరుగులతో రెండో స్థానంలో ఉండగా, భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ 1,750 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. కుమార సంగక్కర (1,568), సనత్ జయసూర్య (1,519), జాక్వెస్ కలిస్ (1,449) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. **రికార్డు సాధించినా.. స్వల్ప స్కోరుకే ఔట్** రెండో వన్డేలో భారత్ 135 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగింది. కోహ్లీ క్రీజులోకి వచ్చిన వెంటనే బౌండరీ బాది రికార్డు అందుకున్నాడు. అయితే ఎక్కువసేపు నిలవలేక ఏడు బంతుల్లో ఒక ఫోర్‌తో ఏడు పరుగులు చేసి జాకబ్ డఫీ బౌలింగ్‌లో విల్ యంగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకుముందు తొలి వన్డేలో కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులు చేసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. **మరో రికార్డుపై కోహ్లీ కన్ను** న్యూజిలాండ్‌పై అత్యధిక వన్డే పరుగుల రికార్డుతో పాటు అత్యధిక సెంచరీల ఘనత కూడా కోహ్లీ పేరిటే ఉంది. ఈ జట్టుపై ఇప్పటికే ఏడు వన్డే శతకాలు సాధించాడు. రాబోయే మ్యాచ్‌ల్లో మరిన్ని పరుగులు సాధించి తన రికార్డును మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. మరోసారి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచ క్రికెట్‌లో ప్రత్యేక స్థానాన్ని చాటుకున్నాడు విరాట్ కోహ్లీ.

చెలరేగుతున్న భారత పేసర్లు.. విజయ రహస్యం చెప్పిన మోర్నీ మోర్కెల్!



ప్రతి బౌలర్‌కు ప్రత్యేక శిక్షణ.. వ్యక్తిగత సూచనలతో అద్భుత ఫలితాలు..

న్యూజిలాండ్ పర్యటనపై ప్రత్యేక వ్యూహాలు

భారత క్రికెట్ జట్టు పేస్ బౌలింగ్ విభాగం అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత పేసర్లు ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ విజయాల వెనుక ఉన్న అసలు రహస్యాన్ని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వెల్లడించాడు. జట్టులోని ప్రతి బౌలర్‌కు ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉంటాయని, అందుకే అందరికీ ఒకే విధమైన సూచనలు ఇవ్వకుండా వ్యక్తిగతంగా మాట్లాడి అవసరమైన సలహాలు ఇస్తున్నామని తెలిపాడు. **ప్రతి బౌలర్‌కు ప్రత్యేక ప్రణాళిక**శిక్షణ సమయంలో, వార్మప్ సెషన్లలో ఒక్కో బౌలర్‌తో విడివిడిగా మాట్లాడటానికి ప్రాధాన్యం ఇస్తానని మోర్కెల్ వివరించాడు. జట్టుగా సమావేశమై మ్యాచ్‌లో ఎదురయ్యే పరిస్థితులపై చర్చిస్తామని, అనంతరం ప్రతి ఆటగాడి సామర్థ్యానికి అనుగుణంగా సూచనలు అందిస్తామని చెప్పాడు. బౌలర్లకు తమ ఆటపై మంచి అవగాహన ఉందని, చిన్న చిన్న అంశాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడమే తమ బాధ్యతని పేర్కొన్నాడు. **సుదీర్ఘ పర్యటనకు పక్కా ప్రణాళిక**ఒక నెల వ్యవధిలోనే భారత జట్టు 12 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాల్సి ఉందని మోర్కెల్ తెలిపాడు. ఇందులో 10 పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు, రెండు టెస్టులు ఉన్నాయి. ఇలాంటి సుదీర్ఘ పర్యటనల్లో బౌలర్లను సమర్థంగా ఉపయోగించుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నాడు. విదేశీ గడ్డపై భారత్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేకపోయిందని, న్యూజిలాండ్ పర్యటనలో మెరుగైన ప్రదర్శన చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించాడు. **పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్** న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ ఈడెన్ పార్క్ మైదానంలో బౌండరీలు కొలతలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో బౌలర్లు మైదాన కొలతల గురించి ఆందోళన చెందకుండా తమ ప్రణాళికలపై దృష్టి పెట్టాలని సూచించినట్లు మోర్కెల్ చెప్పాడు. పిచ్, వాతావరణం, ఫీల్డింగ్ అమరికలను అంచనా వేసి సరైన ప్రాంతాల్లో బంతులు వేయడం విజయానికి కీలకమని వివరించాడు. భారత బౌలర్లు పరిస్థితులకు చక్కగా అలవాటు పడి తమ వ్యూహాలను సమర్థంగా అమలు చేస్తున్నారని ప్రశంసించాడు. సమష్టి కృషి, వ్యక్తిగత శిక్షణ, పక్కా ప్రణాళికలే భారత పేస్ బౌలింగ్ విజయానికి ప్రధాన కారణాలని మోర్కెల్ అభిప్రాయపడ్డాడు.

బాల్ ట్యాంపరింగ్ వివాదంపై ఉస్మాన్ ఖవాజా సంచలన వ్యాఖ్యలు!

- 2018 శాండ్‌పేపర్ ఉదంతంలో జట్టు మొత్తానికి తెలుసు.. ముగ్గురిపైనే నింద మోపారని వెల్లడి



ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 శాండ్‌పేపర్ వివాదంపై మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా సంచలన ఆరోపణలు చేశాడు. దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన టెస్టులో బంతి ఆకారాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్ ఉపయోగించిన ఘటనలో ఆస్ట్రేలియా జట్టు మొత్తానికి తెలిసిన విషయమేనని పేర్కొన్నాడు. కేవలం బ్యాటర్లు, బౌలర్లు మాత్రమే కాకుండా సహాయక సిబ్బందికి కూడా ఈ విషయం తెలుసని తన తాజా ఆత్మకథ లినబ్రిలిలో వెల్లడించినట్లు తెలిపాడు. **ముందు టెస్టులోనూ శాండ్‌పేపర్ వాడకం!**2018లో దక్షిణాఫ్రికా పర్యటన సందర్భంగా పోర్ట్ ఎలిజబెత్‌లో జరిగిన రెండో టెస్టులోనే బంతి స్వభావాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్ ఉపయోగించాలనే చర్చ జరిగిందని ఖవాజా వెల్లడించాడు. ఆ సమయంలో బంతిని స్వింగ్ చేయించేందుకు వివిధ మార్గాలపై జట్టు సభ్యులు చర్చించారని, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్ స్వయంగా శాండ్‌పేపర్ ఉపయోగించేందుకు ముందుకొచ్చాడని పేర్కొన్నాడు. అనంతరం కేప్‌టౌన్ టెస్టులో బెన్‌క్రాఫ్ట్ శాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతున్న దృశ్యాలు కెమెరాలకు చిక్కడంతో ఈ వివాదం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. **ముగ్గురిపైనే చర్యలు.. ఖవాజా ప్రశ్నలు**ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించిన విచారణలో అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లకే ప్రధాన బాధ్యత ఉందని తేల్చింది. స్మిత్, వార్నర్‌లపై ఏడాది నిషేధం విధించగా, బెన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిది నెలల నిషేధం విధించింది. అయితే జట్టు మొత్తానికి బాధ్యత ఉందని తాను అప్పుడే చెప్పానని ఖవాజా పేర్కొన్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ సమష్టిగా బాధ్యత తీసుకోవాలని సూచించినా, చివరకు ముగ్గురిపైనే నింద పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. **విచారణలో తనను ఎందుకు పిలవలేదు?**కేప్‌టౌన్ టెస్టులో బెన్‌క్రాఫ్ట్ పక్కనే కూర్చున్నప్పటికీ క్రికెట్ ఆస్ట్రేలియా విచారణ అధికారులు తనను ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని ఖవాజా వెల్లడించాడు. తనకు తెలిసిన విషయాలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణకు పిలవకుండానే శిక్షలు ఖరారు చేశారని పేర్కొన్నాడు. ఎనిమిదేళ్ల తర్వాత కూడా అసలు విషయాలు బయటకు రాకపోవడంతో ఇప్పుడు మాట్లాడాల్సి వచ్చిందని తెలిపాడు. **క్రికెట్ ఆస్ట్రేలియా స్పందన**ఖవాజా ఆరోపణలపై క్రికెట్ ఆస్ట్రేలియా స్పందిస్తూ, 2018లో నిర్వహించిన విచారణ ఫలితాలపై తమకు ఇప్పటికీ విశ్వాసం ఉందని ప్రకటించింది. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని పరిశీలించామని, కొత్త ఆధారాలు అందితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. మరోవైపు అప్పటి ఆస్ట్రేలియా కోచ్ డారెన్ లెమన్ కూడా జట్టులోని అందరికీ ఈ విషయం తెలుసన్న ఖవాజా వాదనతో విభేదించాడు. ఎనిమిదేళ్ల క్రితం ముగిసినట్లు భావించిన శాండ్‌పేపర్ వివాదం ఖవాజా తాజా వ్యాఖ్యలతో మరోసారి క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. అసలు ఆ ఘటనలో ఎంతమందికి భాగస్వామ్యం ఉంది? విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయా? అన్న ప్రశ్నలు మళ్లీ తెరపైకి వచ్చాయి.

న్యూజిలాండ్‌తో టెస్టుకు రిషభ్ పంత్ రెడీ!

- గాయం నుంచి కోలుకున్న టీమిండియా వికెట్ కీపర్.. తొలి టెస్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం



టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్ న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. ఇటీవల ఇరానీ కప్ సందర్భంగా ఎడమ వైపు కండరాల గాయానికి గురైన పంత్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చికిత్స, పునరావాస శిక్షణ పొందుతున్నాడు. **నెట్స్‌లో బ్యాటింగ్ సాధన**గాయం నుంచి కోలుకుంటున్న పంత్ ఇటీవల నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. దీంతో అతడు త్వరలోనే పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 9న ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నట్లు సమాచారం. అందులో ఉత్తీర్ణుడైతే న్యూజిలాండ్‌కు బయలుదేరనున్నాడు. **నవంబర్ 19 నుంచి తొలి టెస్టు**భారత్, న్యూజిలాండ్ మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. తొలి టెస్టు నవంబర్ 19 నుంచి వెల్లింగ్టన్‌లో ప్రారంభం కానుంది. పంత్ అందుబాటులోకి వస్తే భారత జట్టు బ్యాటింగ్‌తోపాటు వికెట్ కీపింగ్ విభాగానికి బలం చేకూరనుంది. అయితే తుది నిర్ణయం ఫిట్‌నెస్ పరీక్ష అనంతరమే వెలువడనుంది.

జనవరి 23న నీరజ్‌పెటిస్ బాక్సింగ్ సమరం



భారత్ వేదికగా వచ్చే ఏడాది జనవరి 23న స్టార్ బాక్సర్ నీరజ్ గోయట్, యూఎఫ్‌సీ మాజీ ఛాంపియన్ ఆంథోనీ 'షోటైమ్' పెటిస్ తలపడనున్నారు. ఆరు రౌండ్ల సూపర్ వెల్టర్‌వెయిట్ విభాగంలో ఈ పోటీ జరగనుంది. హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై నగరాలు ఆతిథ్యం కోసం పోటీలో ఉన్నాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఇద్దరు బాక్సర్లు తొలిసారి ముఖాముఖిగా కలుసుకున్నారు. ఎంవీపీ సహ వ్యవస్థాపకుడు జేక్ పాల్ వీడియో సందేశంలో చెన్నైలో పోటీ నిర్వహించాలని ఆకాంక్షించారు.

న్యూజిలాండ్ 134 పరుగులకే ఆలౌట్

• గుర్నూర్ బ్రార్‌కు నాలుగు వికెట్లు • వర్షం కారణంగా డీఎల్ఎస్ పద్ధతిలో భారత్‌కు 4 పరుగుల విజయం



హైదరాబాద్: న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో జరిగిన రెండో వన్డేలో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్ 47 ఓవర్లకు కుదించారు. తొలుత టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి కివీస్‌ను 41 ఓవర్లలో 134 పరుగులకే కట్టడి చేశారు. డారిల్ మిచెల్ (55) అర్ధశతకంతో రాణించగా, మిగతా బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా, అర్ష్‌దీప్ సింగ్, ఆకిబ్ నబీ కీలక వికెట్లు పడగొట్టారు. 135 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. శుభ్‌మన్ గిల్ పరుగులేమీ చేయకుండా వెనుదిరగగా, విరాట్ కోహ్లీ ఏడు పరుగులకే ఔటయ్యాడు. రోహిత్ శర్మ 23 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వరుసగా వికెట్లు పడటంతో భారత్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో కేఎల్ రాహుల్ (26) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే 26 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసిన దశలో వర్షం మళ్లీ అంతరాయం కలిగించింది. అప్పటికి భారత్ డీఎల్ఎస్ పద్ధతిలో నిర్దేశిత పార స్కోరు 109 పరుగులకంటే నాలుగు పరుగులు ముందుంది. వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ కొనసాగించడం సాధ్యం కాలేదు. దీంతో డీఎల్ఎస్ నిబంధనల ప్రకారం భారత్ నాలుగు పరుగుల తేడాతో విజేతగా నిలిచింది

చిరంజీవి 'కాకా'పై పుకార్లకు చెక్..

సంక్రాంతికి రిలీజ్ పక్కా: కోన వెంకట్



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కాకా' విడుదలపై గత కొద్దిరోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ప్రముఖ రచయిత కోన వెంకట్ తనదైన శైలిలో తెరదించారు. సినిమా సంక్రాంతికి రావడం లేదంటూ వస్తున్న వదంతులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ ఘాటైన పోస్ట్ చేశారు."'కాకా' సినిమాపై వస్తున్న అన్ని పుకార్లకు, నిరాధార కథనాలకు ఇక సెలవు. మిమ్మల్ని నిరాశపరుస్తున్నందుకు క్షమించండి, కానీ మేము జనవరి 13న ల్యాండ్ అవుతున్నాం. సంక్రాంతికి 'కాకా' వస్తున్నాడు, అసలైన పండగ తెస్తున్నాడు" అని కోన వెంకట్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఒక్క ప్రకటనతో సినిమా విడుదల తేదీపై ఉన్న అనుమానాలకు ఆయన పూర్తిస్థాయిలో చెక్ పెట్టారు. చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ సారథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రబృందం ఒకేసారి చిత్రీకరణ, డబ్బింగ్ పనులను సమాంతరంగా జరుపుతూ సినిమాను వేగంగా పూర్తి చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను కూడా పంచుకుని, పనులు ఎంత వేగంగా సాగుతున్నాయో తెలియజేసింది.


వచ్చే ఏడాది సంక్రాంతి బరి హోరాహోరీగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వెంకటేశ్, కల్యాణ్ రామ్ నటిస్తున్న చిత్రాన్ని అనిల్ రావిపూడి దర్శకత్వంలో జనవరి 12న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు సూపర్ స్టార్ రజినీకాంత్ 'ధర్మన్' సినిమాతో పాటు మరికొన్ని చిత్రాలు కూడా ఇదే పండక్కి పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో 'కాకా' రాకను చిత్రబృందం ధృవీకరించడం ఇండస్ట్రీలో ఆసక్తిని రేకెత్తిస్తోంది

కీరవాణి ఇంట శుభకార్యం..

ఘనంగా కుమారుడి నిశ్చితార్థం!



టాలీవుడ్‌లో మరోసారి పెళ్లి బాజాలు మోగబోతున్నాయి. ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి కుటుంబంలో శుభకార్యం జరిగింది. ఆయన పెద్ద కుమారుడు, యువ గాయకుడు, సంగీత దర్శకుడు కాలభైరవ వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. 'బలగం' సినిమాతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ హీరోయిన్ కావ్య కల్యాణ్‌రామ్‌తో ఆయన నిశ్చితార్థం జరిగింది. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ వేడుకను నిరాడంబరంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఈ నిశ్చితార్థ వేడుకకు ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, ఆయన భార్య రమా రాజమౌళి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. సంప్రదాయ దుస్తుల్లో కాలభైరవ, కావ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంతో ప్రైవేట్‌గా జరిగిన ఈ వేడుకకు సంబంధించిన చిత్రాలు బయటకు రావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.కాలభైరవ తన తండ్రి బాటలో సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టి గాయకుడిగా, సంగీత దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. మరోవైపు కావ్య కల్యాణ్‌రామ్ బాలనటిగా కెరీర్ ప్రారంభించి, 'మసూద', 'బలగం' వంటి చిత్రాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ముఖ్యంగా 'బలగం' చిత్రంలోని ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇరు కుటుంబాల అంగీకారంతో జరగనున్న వీరి వివాహాన్ని డిసెంబర్‌లో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తేదీ, వేదిక వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన ప్రేయసితో నిశ్చితార్థం చేసుకున్నారు. హీరో తేజ సజ్జా కూడా త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు కాలభైరవ, కావ్యల పెళ్లి వార్తతో టాలీవుడ్‌లో పెళ్లిళ్ల సందడి నెలకొంది.





'రామాయణ'పై రకుల్ ప్రీత్ సింగ్ భావోద్వేగం

బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన 'రామాయణ' చిత్రం నవంబర్ 6న విడుదలై మంచి ప్రేక్షకాదరణ పొందుతోంది. ఈ సినిమాలో కీలకమైన శూర్పణఖ పాత్రను నటి రకుల్ ప్రీత్ సింగ్ పోషించారు. తాజాగా ఈ పాత్రలో నటించడంపై తన అనుభవాలను, సంతోషాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు."శూర్పణఖ పాత్ర పోషించడం నా జీవితంలో ఒక ప్రత్యేకమైన ప్రయాణం. భారతీయ సంస్కృతిలో భాగమైన రామాయణాన్ని ఇంత భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరించడం అద్భుతమైన అనుభూతినిచ్చింది" అని రకుల్ పేర్కొన్నారు. ఈ గొప్ప ఆలోచనను కార్యరూపంలో పెట్టిన దర్శకుడు నితీశ్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రాకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచానికి భారత్ నుంచి ఓ అద్భుతమైన చిత్రాన్ని అందించాలన్న వారి తపన తనకు స్ఫూర్తినిచ్చిందని వివరించారు.ఈ సినిమాలో తన సహనటులైన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, రవిదూబే, కాజల్ అగర్వాల్‌తో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా, రోజూ నాలుగు గంటల పాటు శ్రమించి తనను శూర్పణఖగా సిద్ధం చేసిన కాస్ట్యూమ్ బృందాల కృషిని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదని, ఒక భారతీయురాలిగా తాను ఎంతో గర్వపడే క్షణం అని రకుల్ తన పోస్టులో ఉద్వేగంగా రాసుకొచ్చారు.

సురేఖ వాణి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్..

ప్రైవేట్ కంటెంట్ వైరల్ కావడంతో నటి ఆగ్రహం!



ప్రముఖ తెలుగు నటి సురేఖ వాణి సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్‌కు గురైంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను హ్యాక్ చేసిన కొందరు దుండగులు, ఆమెకు సంబంధించిన వ్యక్తిగత కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడంతో ఈ విషయం కలకలం రేపింది. ఈ అనూహ్య పరిణామంపై సురేఖ వాణి తీవ్రంగా స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.తన సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయిందని, దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు తన ప్రైవేట్ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వ్యూస్, లైక్స్ కోసం బాధ్యతారహితంగా ప్రవర్తించవద్దని మీడియా సంస్థలకు, యూట్యూబ్ ఛానెళ్లకు, మీమ్ పేజీలకు ఆమె సూచించారు. తన వ్యక్తిగత కంటెంట్‌ను షేర్ చేయడం లేదా రీపోస్ట్ చేయడం వెంటనే ఆపేయాలని స్పష్టం చేశారు.ఇది తన వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన సున్నితమైన విషయమని, దీన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని సురేఖ వాణి స్పష్టం చేశారు. తన హెచ్చరికలను బేఖాతరు చేసి ఎవరైనా ప్రైవేట్ కంటెంట్‌ను ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు సదరు కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని, తన ప్రైవసీని గౌరవించాలని ఆమె అందరికీ విజ్ఞప్తి చేశారు.

పదేళ్ల వయసులోనే గొప్పగా ఊహించుకున్నా..



ప్రముఖ మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో.. అద్భుతమైన నటనతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ విపరీతమైన ప్రజాధారణ సొంతం చేసుకుంది . మలయాళం ప్రేమమ్ సినిమాతో ఇటు తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించిన ఈమె.. తొలిసారి త్రివిక్రమ్ దర్శకత్వంలో సమంత, నితిన్ కాంబినేషన్లో వచ్చిన 'అ ఆ' చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటించి, తన అద్భుతమైన నటనతో ఆడియన్స్ లో అటెన్షన్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా నటించిన 'శతమానం భవతి' సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అనుపమ. ూశ్రీంశీ =ఘ్ఱ – 'వారణాసి' చేస్తూ ఈ ప్రయోగం ఎందుకు పీసీ? ఆ తర్వాత పలు చిత్రాలు చేసినా ఈమెకు పెద్దగా సక్సెస్ రాకపోవడంతో కొంతకాలం ఇండస్ట్రీకి బ్రేక్ ఇచ్చి.. మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రీ ఎంట్రీలో భాగంగా గ్లామర్ తో ఆకట్టుకోవడమే కాకుండా బోల్డ్ పాత్రలు కూడా చేసి మెప్పించింది అనుపమ. అలాంటి ఈమె ఇటీవల కిష్కింధపురి, పరదా, బైసన్ వంటి చిత్రాలలో నటించింది. సాధారణంగా ఇన్ని రోజులు రూమర్స్ కి దూరంగా ఉన్న అనుపమ పరమేశ్వరన్.. బైసన్ సినిమా సమయంలోనే ఆ చిత్ర హీరో, ప్రముఖ హీరో కొడుకు, యంగ్ హీరోతో ప్రేమలో పడినట్లు, ఆ తర్వాత ఏమైందో తెలియదు కానీ ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. అయితే ఆ రూమర్లపై అనుపమ పరమేశ్వరన్ స్పందించలేదు. కానీ తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రెండేళ్ల పాటు తాను టాక్సిక్ రిలేషన్ లో ఉన్నాను అని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రేమ అంటే ఒకరి స్వతంత్రాన్ని లాగేసుకోవడం కాదు అని చెప్పిన అనుపమ.. రెండేళ్లపాటు తాను నరకం చూసానని చెప్పుకొచ్చింది. అంతేకాదు తాను ప్రేమలో పడకముందు పెళ్లి చేసుకొని,చాలామంది పిల్లలను కణాలని కలలు కన్నట్లు చెప్పుకొచ్చిన ఈమె.. అతడితో రిలేషన్ బ్రేకప్ తర్వాత అసలు ప్రేమ, పెళ్లి , పిల్లలు అంటేనే భయమేస్తోంది అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మె.. ఇటీవలే క్రేజీ కల్యాణం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే ఇప్పుడు మరోసారి శర్వానంద్ తో కలిసి భోగి సినిమాలో నటిస్తోంది. ఇదిలా ఉండగా.. అనుపమ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం తన సినిమా షూటింగ్ లతో బిజీగా ఉంటూనే .. ఇటు ఖాళీ సమయం దొరికితే చాలు పలు రీల్స్ చేస్తూ సందడి చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా షేర్ చేసిన ఒక వీడియో సోషల్ మీడియాలో ఆకట్టుకుంటుంది. అద్భుతం ఆవిష్కారం సూర్య, భూమిక కాంబినేషన్లో వచ్చిన నువ్వు నేను ప్రేమ సినిమాలోని "ప్రేమించే ప్రేమవా" అనే మ్యూజిక్ ను షేర్ చేస్తూ.. ఒక గేటు పట్టుకొని సరదాగా ఆ మ్యూజిక్ ని ఫీల్ అవుతున్నట్లు ఆ వీడియోని షేర్ చేసింది. పైగా ఈ వీడియోకి క్యాప్షన్ గా.."పదేళ్ల వయసులోనే నేను, సన్ మ్యూజిక్ కి అతుక్కుపోయి.. ఈ పాటను పదేపదే వింటూ ప్రేమ, శృంగారం ఎలా ఉంటాయో ఊహించుకొనే దాన్ని" అంటూ చెప్పుకొచ్చింది . మొత్తానికైతే ఈ క్యాప్షన్ కాస్త వైరల్ కావడంతో ఇది చూసిన నెటిజన్స్.. పదేళ్ల వయసులోనే ఎన్నో ఊహించుకున్న ఈమె.. ఇప్పుడు యుక్త వయసుకు వచ్చాక అతడి కారణంగా ప్రేమ అంటేనే భయపడే స్టేజ్ కి చేరుకుందా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అనుపమ షేర్ చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.